




మార్చి 1997



వైశ్యప్రబోధిని

[illegible] పత్రిక



		Frequency	Fare
1	Delhi-Shimla-Kulu-Manali-Chandigarh-Delhi	Every Friday	2,000
2	Delhi-Agra-Jaipur-Delhi	Every Monday	500
3	Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi	Every Friday	400
4	Delhi-Mathura-Brindavan-Agra-Allahabad-Varanasi-Saranath-Gaya-Budha Gaya-Lucknow-Ayodhya-Naimisaranya-Delhi	Every Friday	1,900

Fare includes complimentary Dormitary accommodation and transport/ Guide charges. Tariff for Tour No.4, is inclusive of food also enroute, except at Delhi. We are running LTC tours for Central Government employees in collaboration with ITDC. All tours are by Super Deluxe buses, starting from our New Delhi office. Contact our offices for advance reservations.

మీరు ఢిల్లీ వచ్చినప్పుడు అధునాతన సౌకర్యములతో నిర్మించబడిన మా "హోటల్ సదరన్"లో బసచేయండి. ఢిల్లీలో మా హోటల్ లోని అమరావతి/ సుప్రభాత్ రెస్టారెంట్లలో రుచికరమైన తెలుగు భోజనం, అరిసెలు, బందరు లడ్డు, బూంది, పకోడీలు, మొదలగు తీపి/కారం పదార్థములు కూడా లభించును.

Our Super Deluxe Video buses & tourist cars are available on contract for tourists. Our recipts are approved for LFC purposes.

Air/Rail Reservations are also undertaken.

for more details, please contact

ravels/Hotel
tment of Tourism, Govt
...గు వారి పత్రిక వా
maj Road, WEA
Delhi - 110 0

Our branches

1. Hotel Ayodhya Building, Lakdi-ka-pool, Hyderabad - 500 004 (Phones 223658, 227233)
2. Hotel Raj Kamal Complex, Near Shivananda Stores, Kumara Park East, Bangalore - 560 001 (Phones 2267040; 2262633)
3. Hotel Howrah Complex, Opp Madras Central Railway Station, Madras - 600 003 (Phones 564864, 585253)
4. No 10, Swarnalok Complex, Opp Apsara Theatre, Eluru Road, Governorpet, Vijayawada - 520 002 (Phones 62227, 66624)
5. Pavan Palace, Ground Floor, Opp T S R. Complex, Dwarakanagar, Visakhapatnam - 530 016 (Phone 545565, 541099)

శ్రీమత్ పెద్ద అహోబిళ ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం

రిజిష్టర్డు నెం. 195/88

2-2-21, షావుకారుపేట, ఆళ్ళగడ్డ - 518 543 (కర్నూలు జిల్లా)

సంప్రదించ వలసిన అడ్రసు :

6-3-609/161, ఆనంద నగర్, ఖైరతాబాద్
హైదరాబాదు - 500 004. ఫోన్ నెంబర్లు : 33795 , 224320

నిత్యాన్నదాన పథకము

దక్షిణదేశ మందలి పవిత్ర పుణ్యక్షేత్రాలలో కర్నూలు జిల్లాలోని అహోబిళ క్షేత్రమూ ఒకటి. దిగువ అహోబిళము, ఎగువ అహోబిళము అని ఈ క్షేత్రము రెండు పుణ్యక్షేత్రాలుగా ఉండి, వరద, అభయ ముద్రలతో శ్రీ నరసింహస్వామి అర్ధాంగి శ్రీ లక్ష్మీదేవి సమేతంగా ఇక్కడ కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాలనుండి భక్తులు ఈ క్షేత్రానికి విశేషంగా వచ్చి స్వామి వారి దివ్యమంగళ విగ్రహాన్ని సందర్శిస్తుంటారు.

ఈ స్వామి వారిని తిలకించుటకు అరుదెంచే వైశ్య యాత్రీకులకు వసతి సౌకర్యాన్ని కలిగించుటకు గాను పెద్ద అహోబిళంలో నాలుగు అంతస్థుల భవనాన్ని మూడు సంవత్సరాల క్రితం నిర్మించినాము.

19-5-1989 నుండి నిత్యాన్నదానం చేస్తున్నాము.

అన్నదాన పథకానికి రూ.1175/-లు విరాళంగా ఇచ్చినవారు శాశ్వత సభ్యులుగా ఉంటారు. ఆ మొత్తముపై వచ్చు వడ్డీతో, ఆ దాత పేరున సంవత్సరానికి ఒక్కరోజు శాశ్వతంగా వైశ్య యాత్రీకులకు భోజనం పెట్టడం జరుగుతుంది.

ఈ అన్నసత్రభవనాన్ని విస్తరిస్తున్నాం. అందుకు దాతల నుండి విరాళాలు స్వీకరిస్తున్నాం. ఈ భవన నిర్మాణానికి గాను రు.2500/-లు లేక అంతకు పైబడి విరాళంగా ఇచ్చిన దాతల ఫోటోలు ఈ అన్నసత్ర భవనము లోపల ఉంచబడతాయి.

ఈ సత్రం భవన నిర్మాణానికి కానీ, నిత్యాన్నదాన పథకానికి కానీ విరాళం ఇవ్వదలచిన దాతలు నేరుగా పై పేర క్రాస్ చేసిన చెక్కు ద్వారా కానీ, క్రాస్ చేసిన డి.డి. ద్వారా కానీ పై సంప్రదించవలసిన అడ్రసుకు పంపి రసీదు పొందవలెను.

ఉదార హృదయముతో సహకరించవలసిందిగా వైశ్య మహనీయులను కోరుచున్నాము.

నిచ్చెనమెట్ల సుబ్బరాయుడు శ్రేష్ఠి — అధ్యక్షులు

మేడా నరసింహులు శ్రేష్ఠి — ప్రధాన కార్యదర్శి

V.P.- A5

తైల ప్రపంచములో మణి దీపాలు

MR
బ్రాండ్

డబుల్ రీఫైండ్
గ్రౌండ్‌నట్ ఆయిల్
డబుల్ రీఫైండ్
సన్‌ఫ్లవర్ ఆయిల్
మరియు
డబుల్ ఫిల్టర్
గ్రౌండ్‌నట్ ఆయిల్



" ఆరోగ్య
సంరక్షణలో
ఇప్పటికీ వీటిదే
పై చేయి ".

1, 5, 15 కే.జి.ల
ఆకర్షణీయమైన
ప్యాకింగులలో
లభించుచున్నవి.

గుర్తుంచుకోండి
ఎం.ఆర్. బ్రాండ్
వంటనూనెలు అతి
ప్రశస్తమైనవి - అతి
స్వచ్ఛమైనవి.

MADHU REFINARY PRIVATE LIMITED
GOOTY (RS) - 515 402. ANANTAPUR Dt.

© 31,
0
7

Phones : 42729. 42730. 42731 Fax : 42730, STD : 08552.

MADHU SOLVENT EXTRACTIONS (PVT.) LTD.,
Station Road, GOOTY R.S. - 515 402. Anantapur Dt.

Manufacturers of : DEOILD CAKES & SOLVENT EXTRACTED OILS.

అఖిల భారత శ్రీశైల క్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రం

స్థాపితం : 1961

హెడ్ ఆఫీసు : కంభం-523 333. ప్రకాశం జిల్లా. ✆ : 32262 (S.T.D. 08406)

బ్రాంచి ఆఫీసు : శ్రీశైలం-518 101. కర్నూలు జిల్లా. ✆ : 87158 (S.T.D. 08524)

అతి పవిత్రమైన జోతిర్‌లింగములలో రెండవది ఐన శ్రీశైల మహాక్షేత్రము పూర్వము దేవతల చేత, రాజుల చేత సేవింపబడిన విషయం పురాణముల ద్వారా వినుచున్నాము. ఘనను 1960 సం॥కు ముందు రవాణా సౌకర్యములు లేక గత వైభవము తగ్గినదనుటలో సందేహములేదు. ఒకవైపు రవాణా సౌకర్యములు మెరుగు అగుట మరియొకవైపు అత్యంత శక్తివంతమైన కాపర్ డ్యామ్ ప్రక్కనేమున్న పవిత్రమైన కృష్ణానదిపైన నిర్మింపబడినందున యాత్రికుల రాకపోకలు అధికమైనవి.

1961 సం॥కి ముందే కేవలం మహాశివరాత్రి పర్వదినములలో వైశ్య యాత్రికులకు భోజన వసతులు కల్పించుచున్నా, మన కంభం వైశ్య సోదరులు నిత్యం వచ్చి పోవు యాత్రికుల యిబ్బందులు గమనించి ఎలాగైనా వైశ్య నిత్య అన్నదానము జరుప వలయుననే సంకల్పముతో 1961న శ్రీ భ్రమరాంబా మల్లికార్జునుల వారి అనుగ్రహంతో కంభం వైశ్య సోదరులు ఒక సంఘముగా ఏర్పడి బాడి రిజిష్టరు చేయించి నిత్య అన్నదానం జరుపుచుండిరి 1963లో దేవాదాయ శాఖ కేటాయించిన స్థలమున పూజ్యశ్రీ సత్యసాయిబాబా గారి సువర్ణ హస్తములతో 5.12.63వ తేదీన శంకుస్థాపన గావింపబడినది. అట్టి ఈ అఖిలభారత శ్రీశైలక్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నపూర్ణ సత్రం, శ్రీశైలం దినదినాభివృద్ధి చెందుచూ ప్రస్తుతం అన్ని సౌకర్యములు గలిగిన 115 గదులు, భోజనశాల, ప్రార్థనామందిరం, కళ్యాణ మండపం, సమావేశ భవనము, గోసంరక్షణశాల, 24 గంటలు నీటి వసతి కలిగి పలు ప్రాంతముల నుండి వచ్చు యాత్రికుల మన్ననలనుబడయుచున్నది. నిత్యం రెండు పూటలు అన్నదానం జరుపుచూ, మహాశివరాత్రి పర్వదినముననూ, ప్రతి కార్తీక మాసము రెండవ సోమవారం నుండీ మూడవ సోమవారం వరకూ జరుగు వార్షిక శంకర శివనామ సప్తాహము సందర్భముననూ వచ్చు వేలాది వైశ్య యాత్రికులకు ఉచిత భోజన వసతి సౌకర్యములు కల్పించుచు వినోద కార్యక్రమములు నిర్వర్తించుచున్నాము. ఈ క్రింద తెలిపిన పద్ధతుల మేరకు పై మన సత్రమునకు పైకం చెల్లించిన దాతలందరు ప్రశంసనీయులు.

<u>అక్షయ మహారాజ పోషకులు</u> : ఈ సత్ర సంఘమునకు రు.11,500-00లు సమర్పించిన దాతలు అక్షయ మహారాజ పోషకులుగా పరిగణించబడుదురు. అట్టి పైకమును షెడ్యూల్ బ్యాంకిలలో ఫిక్సడ్ డిపాజిట్ చేయబడి అందుపై వచ్చు వడ్డీతో ప్రతి సంవత్సరము దాతకోరిన పేరుతో ఒక మహారాజ పోషక సభ్యత్వం పొందు సదుపాయం గలదు. అట్టి సభ్యత్వం పొందు దాతలు మహారాజ పోషకులుగా పరిగణింపబడుదురు. అక్షయ మహారాజ పోషకులు "18×15" అంగుళములు గల దాత ఫోటో (ల్యామినేషన్) సత్రం ఆఫీసు నందు బిగించబడును.

రు 1160-00 ఇచ్చిన దాతలు ఈ సత్రమునకు మహారాజ పోషకులుగాను, సర్వసభ్య సమావేశమునకు సభ్యులుగాను ఉందురు. ప్రతి సంవత్సరము దాతకోరిన రోజున వారి పేర సత్రములో యాత్రికులైన వైశ్య సోదరులకు సంతర్పణ జరుపబడును. ఆ రోజు రాత్రి దాతపేర సాధువులకు అన్నదానము చేయబడును. "12×10" సైజులో దాత ఫోటో (ల్యామినేషన్) సత్రావరణములో పెట్టబడును.

రు.116-00లు ఇచ్చిన దాతలు ఈ సత్రమునకు జీవితసభ్యులుగా ఉంటారు. ప్రతి కార్తీక శుద్ధ పాడ్యమి రోజున వీరందరి తరపున శ్రీ భ్రమరాంబా సహిత మల్లేశ్వర స్వామి వారికి కళ్యాణము జరిపించి, పూజా ప్రసాదాలు, సత్రము యొక్క జమ, ఖర్చులతో పోస్టు ద్వారా దాతలకు పంపబడుతాయి.

యన్.బి. : ప్రతి యొక్క స్తోమత కలిగిన వైశ్య సోదరులు ఏదో ఒక పద్ధతిన సహకరించి సత్రాభివృద్ధికి తోడ్పడగలరని ఆశించుచున్నాము.

పోలిశెట్టి సత్యనారాయణ — అధ్యక్షులు

మరియు కార్యవర్గ సభ్యులు

యక్కలి బాలరత్నం — ప్రధాన కార్యదర్శి

వైశ్య ప్రబోధిని

(మాసపత్రిక)



స్థాపితము
1969



సంపుటి
28



సంచిక
7



మార్చి - 1997



సంపాదకులు :
'సంఘోద్ధారక'
'వైశ్యభూషణ'
పి.లక్ష్మీకాంతం శ్రేష్ఠి



ప్రాప్తిస్థానం :
వైశ్య ప్రబోధినీ
కార్యాలయం
"వాసవీ భవన్"
జయనగర్ కాలనీ,
కడప - 516 002.
ఫోన్స్ : 24911, 25025.

భుజాలు తడుముకొని ఆగ్రహాన్ని ప్రదర్శించడమా?

ప్రజల మనోభావాలకు పత్రికలు ప్రతీకలు. విజ్ఞాన వంతుడైన వాడు - నిర్మత్సర బుద్ధితో చదివి వాటిలోని విషయాలను ఆకళింపుజేసుకొంటాడు. అందలి సత్యా సత్యాలను గుర్తిస్తాడు. అవసరమైతే సరిదిద్దు కొంటాడు.

తన పరిశీలనలో అవి కేవల ఆరోపణలే అయితే త్రోసి పుచ్చుతాడు.

పాలకులూ, ప్రజా ప్రతినిధులూ, మరికొన్ని ముఖ్య పదవుల్లో ఉన్న వారూ పత్రికా వార్తల విషయములో స్పందించ వలసిన తీరు ఇదే.

కొందరికి అర్హతకు మించిన పదవులు లభిస్తున్నాయి. ముఖ్యంగా వైశ్య సంఘాల్లో ఈ దురదృష్టకర పరిస్థితి దిన దిన ప్రవర్ధమానమగుచూ ఉంది. ఇటువంటి వారి వల్ల వైశ్య సంఘ ప్రతిష్ఠ - విశిష్ఠత దిగజారుతుందే కానీ అణు మాత్రమూ పెరగదు.

కేవలము 'డబ్బుకు దాసోహం' అనే పత్రికలు లేవా! అనే సందేహం ఈ సందర్భంగా కలుగవచ్చు. వాటిని లెక్కలోకి తీసుకోరాదు. విలువనూ ఇవ్వరాదు.

'మహాసభ కొంత మందికే పరిమితం కారాదు' - అను ఒక వ్యాసాన్ని గత సంచికలో వైశ్య ప్రబోధిని ప్రచురించింది. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణ వర్తక సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ వంకదార వీరభద్రయ్య గారి ప్రసంగ పాఠ మా వ్యాసము. గత జనవరి నెల్లో - కొండాపురంలో జరిగిన కడప జిల్లా ఆర్యవైశ్య మహాసభా వేదిక పై నుండీ శ్రీ భద్రయ్య గారు ఈ ప్రసంగాన్ని చేశారు. ఈ వ్యాసాన్ని చదివి

తమ భుజాలు చూసుకొని, వైశ్య ప్రబోధినిపై ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు కొందరు పెద్దలు. ఒకరికి ఆగ్రహాన్ని కలిగించాలి అని కానీ, మరేదో ప్రయోజనాన్ని ఆశించికానీ ఈ వ్యాసాన్ని ప్రచురించ లేదు. "మహాసభ యెడ ప్రజలకు గల భావాలను అందుకు సంబంధించిన వారి దృష్టికి తీసుకపోవాలి. అందలి సత్యా సత్యాలను బేరీజు వేసుకొని అవసరమైతే సరిదిద్దు కోవాలి" అనేది ఆ వ్యాస ప్రచురణలో గల ముఖ్యోద్దేశ్యము.

శ్రీ వీరభద్రయ్య గారు ఈ ప్రసంగం చేసిన సభ పూర్తిగా శ్రీ జూటూరు వేమయ్య గారి కనుసన్నలలో జరిగినదే. పాపం ఆయన తన కంటికి ఆపరేషన్ చేయుంచుకున్నా కూడ పాల్గొన్న సభ. శ్రీ వేమయ్య గారి ఆజ్ఞ లేకుంటే చీమ కూడ చిటుక్కు మనరాని సభ. ఆ వ్యాసము లోనిది వీరభద్రయ్య గారి కేవల ఆరోపణే అయితే, శ్రీ వేమయ్య గారు ఎందుకు ఖండించలేదు? సరికదా! అందుకు కనీస సమాధానం కూడ ఎందుకు చెప్ప లేదు? పైగా భద్రయ్య గారు ప్రసంగించి వేదిక పై నుండీ క్రిందికి వచ్చిన కొన్ని క్షణాల్లోనే శ్రీ వేమయ్య గారు భద్రయ్య గారి భుజాలపై చేయి వేసుకొని ప్రక్కకు తీసుకవెళ్లి గుస గుస లాడాడు. శ్రీ వేమయ్య గారు ఎవరు? ఇప్పటి మహాసభాధ్యక్షుల ఊపిరి. "తాను లేకుంటే మహాసభే ఉండదు" అనే దృఢమైన భావం కలవారు. భద్రయ్య గారి ఆ ప్రసంగ వ్యాసములోని వాస్తవాన్ని బేరీజు వేసు కొనేందుకు పాఠకులకూ, ప్రజలకూ ఇంతకు మించిన ఆధారం కావాలా?

అధ్యక్ష పదవికి ఉండవలసిన కనీసార్హతలు కూడా లేక పోయినా - కేవలము శ్రీ రోశయ్య గారి ఆశీస్సులతోనే మహాసభ అధ్యక్షుడనిపించు కుంటున్న ప్రస్తుత అధ్యక్షుడు - గత నెల్లో జరిగిన వైశ్య భవన్ మూడవ అంతస్తు ప్రారంభం సందర్భములో జరిగిన సభలో ఈ భద్రయ్య గారి ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకొని నీతి వాక్యాలు వల్లించడం ఆతని అవిజ్ఞతకూ, అనర్హతకూ, నిరవగాహనకూ తార్కాణం కాక మరేమౌతుంది?

పదవులు వచ్చిన వారందరూ అందుకు అర్హులు అనడానికి వీలు లేదు. ఒకపుడు అనర్హులకు కూడ పదవులు వస్తాయి. వైశ్య సంఘాలలో నయితే ఇది చాలా సాధారణ విషయం. అటువంటి వాడు పదవి లభించిన తర్వా

అవసరం.

శ్రీ దోమా వెంకటస్వామి గుప్త పీఠం కార్యక్రమాలు

సహస్రావధానులు శ్రీ మేడసాని మోహన్‌కు శ్రీ వెంకటస్వామిగుప్త 1997 అవార్డు ప్రదానం

దోమా వెంకటస్వామిగుప్త గారు అఖండ ప్రతిభావంతులు. వ్యుత్పన్నత గల గొప్ప కవులు. ధారణాశక్తిలో వీరికి వీరే సాటి. "గుప్తగారి తర్వాత అంతటి ధారణాశక్తి గల వారు పుట్టనే లేదు" - అని పరిశీలకుల అభిప్రాయం. ఆశువుగా గుప్త గారు పద్యాన్ని చెప్తూ ఉంటే వ్రాసుకోడానికే కష్టంగా ఉండేదట. ఈనాటి ఆంధ్ర దేశములోనే కాక పొరుగు రాష్ట్రాలన్నింటిలో కూడ గుప్త గారు శతావధానాలు చేశారు. గుప్త గారు తమ జీవిత కాలములో మూడు వందలకు పైబడి శతావధానాలు చేశారు. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషల్లో కూడ గుప్త గారు అనర్గళ ప్రావీణ్యం గలవారు. బెంగాలి భాష కూడ గుప్త గారికి బాగా వచ్చు. రవీంద్రుని చిత్ర రచనను తెనిగించారు.

ఆంధ్ర భాషా యోషకు గుప్త గారు సమకూర్చినన్ని అమూల్యాభరణాలను 19, 20 శతాబ్దాల లోని కవులెవ్వరూ సమకూర్చ లేదు. అనాడు ప్రచారములో ఉన్న సాహిత్య ప్రక్రియ లన్నింటిలో గుప్త గారు రచనలు చేశారు. ఆయన 49,500 పద్యాలు వ్రాశారు. పూర్ణ ప్రజ్ఞులగు గుప్త గారు 12.2.1962న గుంటూరులో స్వర్గారోహణ చేశారు. వీరి సాహిత్య సేవలకు గుర్తుగా కడపలో ఏర్పాటైందే "శ్రీ దోమా వెంకటస్వామి గుప్త సాహిత్య పీఠము".

12.2.1997వ తేదీన ఈ పీఠము వారు ప్రతి యేడూ ఇవ్వదలచుకొన్న వెంకటస్వామి గుప్త అవార్డు 1997 ను అవధాన కళాతపస్వి, శతావధాన సార్వభౌమ డాక్టర్ మేడసాని మోహన్ గారికి ఇచ్చారు.

తొలి అవార్డును 12.2.1996న కడప పట్టణము జయనగర్ కాలనీలోని 'వాసవీ సదన' ప్రాంగణములో జరిగిన సభలో శతావధానులు, సరస్వతీ పుత్రులు డాక్టర్ సి.వి. సుబ్బన్న గారికి ఇచ్చారు.


ఈ అవార్డు ప్రధానోత్సవం ఈ సంవత్సరం 12.2.1997వ తేదీన ప్రొద్దుటూరు పట్టణములోని రోటరీ సర్వీస్ కాంప్లెక్సు ట్రస్టు ఆడిటోరియములో జరిగింది. చూడ ముచ్చటగా - మనోహరంగా అలంకరించిన వేదిక ముందు భాగములో గుప్త గారి ఛాయా చిత్రాన్ని అమర్చారు. ఈ పీఠము అధ్యక్షులు, సాహిత్య ప్రియులు,

కళాభిమానులు శ్రీ జూటూరు రమణయ్య గారు ఈ సభకు అధ్యక్షత వహించారు. ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభాధ్యక్షులూ, మాజీ శాసనసభ్యులూ శ్రీ కొప్పరపు సుబ్బరావు గారు జ్యోతిని వెలిగించి, సభా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పీఠం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.లక్ష్మీకాంతం శ్రేష్ఠి ఈ పీఠానికి సంబంధించి, సర్వ విషయాలూ గల నివేదికను సభకు వినిపించారు. (ప్రధాన కార్యదర్శి ప్రసంగ పాఠం ఈ సంచిక 9,10,11 పుటల్లో ఉంది)

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయాలు, ఆర్యవైశ్య ధర్మసంస్థల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్‌కూ, ప్రొద్దుటూరు పురపాలక సంఘానికీ అధ్యక్షులూ, 'ప్రజాబంధు', 'దానశీల' శ్రీ కామిశెట్టి సుబ్బరావు గారు డాక్టర్ మేడసాని మోహన్ గారికి "దోమా వెంకట స్వామి గుప్త అవార్డు 1997"ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్బరావు గారు మోహన్ గారిని పట్టు వస్త్రముతో సత్కరించి, రెండు వేల రూపాయల నగదును డాక్టర్ మేడసాని మోహన్ గారికి బహూకరించారు.

తిరుపతిలోని పద్మావతీ మహిళా విశ్వ విద్యాలయం ఆంధ్ర భాషోపన్యాసకురాలు శ్రీమతి దావులూరి కృష్ణ కుమారి గారు మోహన్ గారి అవధాన నిర్వహణా చాతుర్యాన్నీ, ధారణాశక్తినీ వివరించి అవధానిని సభకు పరిచయం చేశారు.

శతావధానులూ, సరస్వతీ పుత్రులూ



అవార్డు గ్రహీత డాక్టర్ మేడసానిని సత్కరిస్తున్న 'ప్రజాబంధు' 'దానశీల' శ్రీ కామిశెట్టి సుబ్బరావు.

డాక్టర్ సి.వి. సుబ్బన్న గారు ఈ సభలో పాల్గొని అవధానిని ఆశీర్వదించి, గుప్త గారి పద్య నడకలోని విశిష్టతను, పద ప్రయోగ వైఖరినీ ఉగ్గడించి తిరుపతి కవుల వలె గుప్త గారు కూడ సముచ్చయాలను ఎక్కువగా వాడతారు అన్నారు. ఆశీస్సులు 6, 7, 8 పుటల్లో ఉన్నవి.

సభాధ్యక్షులు శ్రీ రమణయ్య గారు తమ తొలి మలి పలుకుల్లో వెంకటస్వామి గుప్త గారి సాహిత్య కృషినీ, అవార్డు గ్రహీత గుణ గణాలనూ వివరించి, కేవలము ప్రతిభ ప్రాతిపదిక గానే ఈ అవార్డుకు గ్రహీతలను ఎన్నుకొంటున్నామన్నారు.

కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి శ్రీ జింకా సుబ్రమణ్యం గారు ఈ సభలో వందన సమర్పణ చేశారు.

పీఠము తరపున అవార్డు ప్రదాతకూ, వేదికను అలంకరించిన వారందరికీ చివరగా - ఈ పీఠం అధ్యక్షులు జ్ఞాపికలను బహూకరించారు.

మద్రాసు వాస్తవ్యులు శ్రీయుతులు డి.వి. సాయినాథ్, శ్రీ డి.వి. సురేంద్రనాథ్ గారలు ఈ అవార్డుకు గాను తలకొక రూ.1500/-ల చొప్పున ఇర్వురూ కలిసి రూ.3000/-లు విరాళంగా ఇచ్చి సహకరించారు. పీఠము తరపున ఈ ఇర్వురికీ ప్రధాన కార్యదర్శి కృతజ్ఞతలు చెప్పారు.



అవార్డును స్వీకరిస్తున్న డాక్టర్ మేడసానికి 'అవార్డు సర్టిఫికెట్'ను ఇస్తున్న పీఠం అధ్యక్షులు శ్రీ జూటూరు రమణయ్య, పీఠం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.లక్ష్మీకాంతం శ్రేష్ఠి.

డా॥ మేడసాని మోహన్ గారికి
డా॥ సి.వి. సుబ్బన్న శతావధాని, ఎమ్.ఏ.పిహెచ్.డి., డి.లిట్., గారి ఆశీస్సులు

(శ్రీ దోమా వెంకటస్వామిగుప్త అవార్డు 1997ను 12.2.1997న ప్రొద్దుటూరులో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో శతావధాన సార్వభౌములు డా॥ మేడసాని మోహన్ గారికి ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శతావధానులు, సరస్వతీ పుత్రులు డా॥ సి.వి. సుబ్బన్న గారు డా॥ మేడసాని మోహన్ గారిని ఈ క్రింది విధంగా ఆశీర్వదించారు.)

తే.గీ. అనఘుఁడధ్యక్షుఁడై రమణయ్య దనర
లక్ష్మికాంతము శ్రేష్ఠి అలఘుఁడు కార్య
దర్శియై యొప్ప, దోమా శతావధాని
సాహితీపీఠ మిది సముజ్జ్వలతఁ గాంచె.

సాహిత్య రసజ్ఞుడైన శ్రీ జూటూరు రమణయ్యగారు అధ్యక్షులుగా, సంఘోద్ధారక బిరుదాంకితులైన శ్రీ పి.లక్ష్మీకాంతము శ్రేష్ఠి గారు కార్యదర్శిగా, శ్రీ దోమా వెంకటస్వామి గుప్తగారి పేర సాహితీ పీఠమేర్పడినది. అధ్యక్ష కార్యదర్శు లిద్దరును సమర్థులు కనుక పీఠ ప్రతిష్ఠ పెంపొందుచున్నది.

ఈ పీఠము పక్షమున తొలి కానుక నాకు చేకూరినది. మలి కానుక డా॥ మేడసాని మోహన్ గారికి చేకూరినది. ఈ సందర్భమున చిరంజీవి మోహన్ గారిని ఉద్దేశించి నాలుగు మాటలు చెప్పి, ఆశీర్వదింపగోరిరి.

చం. పదములు ముట్టి, పువ్వులను
పండ్లిడి దీవెన లీయఁగోరె భ
క్తి దనర మల్లికార్జునుని
క్షేత్రపదమ్మున మేడసాని వం
శ దయితుఁడైన మోహనుఁడు
సన్మతి దీవెన లిచ్చినాఁడ స
మ్మదమున నాఁడు, నేఁడు పెరిమన్
మతి దీవెన లిత్తు నిత్తఱిన్.

ఈ బాలావధాని ప్రప్రథమముగా శ్రీశైల క్షేత్రమున నన్ను కలిసికొని, పుష్పాంజలితో మోకరిల్లి నమస్కరించి, నా దీవెనలు కోరినాడు. అపుడు దీవించి నాను. ఇపుడు దీవించుచున్నాను. వర్ధిష్ణువులను చూచిన నాకు ఆశీర్వదించ వలెననిపించును.

శా. ఆరంభించితి నావధానిక
కళావ్యాపారమున్ దొల్త నే
నౌరా! యంచు రసజ్ఞులెల్లరు
ప్రమోదాంభోధి నోలాడఁగా
నారీతిన్ బరికించి, మించిన రుచిన్
యత్నించి సాధించు చు
న్నా రుత్సాహముతోడఁ గొంద
అవధానక్రీడ నాంధ్రక్షితిన్.

అవధాన విద్యను తొలుత అరంభించిన వాడను నేను. నా విద్యకు జనామోదము సిద్ధించినది. ఆ బాటలో ఇపుడు పలువురు ముందుకు వచ్చు చున్నారు.

శా. తాదృగ్విస్ఫురితావధానకవి
సంతానమ్ముగం దాశు ధా
రా దక్షత్వము ధారణాద్రఢిమయున్
గ్రాలన్, జెలంగున్ జన
స్వాదువ్యాప్తి మేడసానికవికిన్
వాత్సల్య మేపార ఛం
దో దీప్తమ్ములు పెక్కు లాశిషము
లిత్తున్ మెత్తుఁ దన్నమత్రన్.

ఈ రీతిగా పైకి వచ్చిన అవధానులలో మేడసానికవి అగ్రగణ్యుడు. ఈయన ధార, ధారణ రెండును అభినంద నీయములు. కనుక వాత్సల్యంతో అర్హములైన ఆశీస్సులిచ్చు చున్నాను. విద్య యొసగును వినయము అన్నారు. మేడసానికవి వినయశాలి. ఈయన సద్గుణములు పేర్కొనదగినవి.

ఉ. ధూర్తుఁడు కాఁడు, గర్వమునఁ
దూఁగఁడు, త్రాఁగఁడు, ధారణాబల
స్ఫూర్తి శతావధానియన శోభిలి,
మీసముఁ దీడి వెయ్యికిన్
గర్త యనంగ నిల్చె,
నధికారిపదస్థుఁడు మేడసాని స
ద్వర్తనుఁ డీబహూకృతికి
భాజనుఁడౌట ముదావహంబగున్.

ఆధునిక కాలమున కవులలో త్రాగుట అనివార్యలక్షణము. దానికి దూరముగనున్న వారు తక్కువ. అజ్ఞాన ఫలమైన మితిమీరిన గర్వము దుస్సహము. అల్పవిద్యాంసుడు ఆక్షేపణకు పెద్ద అన్నారు పెద్దలు. చేతగానివాడు మాట్లాడు మాటలకు విలువ యుండదు. శతావధానము కాదు, అర్ధశతావధానము కాదు, పాదశతావ ధానము కూడ చేయని - చేయలేని తులవలు కూడ "శతావధాని" బిరుదము తగిలించుకొని విఱ్ఱవీగుచున్నారు. మేడసాని మోహన్ గారు వెయ్యి మందికైన చెప్పగలనని ప్రత్యక్షముగ ప్రదర్శించిన అవధాని.

లోకము చిత్రమైనది. అవధానము చేసిన వారిని, చేయగల వారిని, చేయని వారిని, చేయజాలని వారిని అందరిని సమానముగా చూచుచున్నది.

ఇంకొక గ్రుడ్డితనము లోకమున కున్నది. ప్రశ్నము వినుచున్నారు. దానికి పద్యరూపమైన సమాధానము విను చున్నారు. అడిగిన దేమి? చెప్పిన దేమి? ఈ పరీక్ష జరుగుట లేదు. నిరర్థక పదములతో, తప్పుల తడకగా పద్యమల్లి రాగముతో ఈడ్చివేయు చున్నారు. అది అంతేనేమో అని సభ్యులు తల ఊపుచున్నారు. పండితులు నవ్వ కొందు రనెడి సిగ్గు చెప్పెడివారికి లేదు. ఎవడైన 'తప్పు' అనగలవాడు లేచి నిలబడినచో వానిని కూర్చుండ బెట్టుదురు. చాల సభలు రాజకీయ నాయక నాయకత్వమున

జరుగుచున్నవి. పండితులకు చోటు ఉండదు. ధారణ విషయమున - టి.వి.లో చూచువారికి కనిపించదు. కాని ప్రత్యక్షముగా చూచువారికి, నాటకాలలో తెరవెనుక ప్రబోధము కనిపించును.

డా॥ మేడసాని మోహన్ గారు ధారణ యందు దిట్ట. యోగ్యతముడు. ఈ బహూకృతికి శతవిధాల అర్హుడు.

కం. అశిథిల శయ్యయు, వ్యాకర
ణ శుద్ధ ధారయు, విచక్షణతయున్ బరిపూ
ర్ణ శతాయుశ్శ్రీ, అవధా
ని శేఖరా! మేడసాని! నీకు నమరుతన్.

ఇది ఆశీస్సు. పద్య శయ్య అశిథిలముగా నుండవలెను. ధార వ్యాకరణ శుద్ధముగా నుండవలెను. అన్నిటిని మించి విచక్షణత యుండవలెను. ఈ మూడు లక్షణములు ప్రకాశించుచుండగా పద్య నిర్మాణము చేయుచు, లోకమును రంజింపజేయుచు నూఱేండ్లు సుఖసంపత్తితో వర్ధిల్లుము.

ఈ పీఠము సరస్వతీ పీఠము. సరస్వతికి ఒక సీమ, ఒక ప్రాంతము అనెడి ఎల్లలు లేవు. కార్యదర్శి శ్రీ లక్ష్మీకాంతము శ్రేష్ఠి గారు, అధ్యక్షులు శ్రీ జూటూరు రమణయ్య గారును పండితాభిప్రాయములు గైకొని, ఆంధ్ర ప్రదేశము నలుచెఱగుల పీఠదీప్తి విస్తరిల్ల జేయుదురని నా విశ్వాసము.

వివాహం

విజయవాడ పుర ప్రముఖులూ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘముల సమాఖ్య మాజీ అధ్యక్షులూ శ్రీ బచ్చు రామచంద్రరావు గారి ద్వితీయ పుత్రులు చి॥ చక్రధర్, బి.ఇ., గారి వివాహం, సత్తెనపల్లె శ్రీ కొల్లిపర రాధాకృష్ణమూర్తి గారి కుమార్తె చి॥ జయశ్రీతో 16.2.1997వ తేదీన విజయవాడలోని హోటల్ ఐలాపురములో వైభవంగా జరిగింది.

ఇలాంటి విషయాలు కూడ ప్రచురిస్తున్నందుకు ధన్యవాదాలు

ఆర్యా!

గత ఫిబ్రవరి సంచిక వైశ్య ప్రబోధిని లోని సంపాదకీయం చాలా బాగుంది. ఇదే సంచికలో - కడప జిల్లా మహాసభ చేసిన శ్రీ వంకదార వీరభద్రయ్య గారి ఉపన్యాసాన్ని ప్రచురించి, రాష్ట్ర మహాసభ అభిప్రాయాలను పత్రిక ద్వారా అందరూ తెలుసుకొని, అవకాశం వచ్చినపుడు ఆ పెద్దలను అడగడానికి దోహదం చేయుచున్నది. ఇలాంటి విషయాలను కూడ ప్రచురిస్తున్నందుకు మీకు ధన్యవాదాలు.

వక్కలగడ్డ సూర్య ప్రకాశ రావు
నర్సరావు పేట.
తేది : 27.2.97.

(మహాకవులు, శతావధానులు శ్రీ దోమా వెంకటస్వామి గుప్త గారి స్వర్గారోహణ దినమైన ఫిబ్రవరి 12ను పురస్కరించుకొని 12.2.1997వ తేదీన ప్రొద్దుటూరులోని రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ఆడిటోరియంలో 'వెంకటస్వామిగుప్త అవార్డు'ను శతావధాన సార్వభౌములు డా॥ మేడసాని మోహన్ గారికి ఇచ్చిన సందర్భంగా జ

శ్రీ పి.లక్ష్మీకాంతం శ్రేష్ఠి చదివిన నివేదిక)

సభాధ్యక్షులకూ, వేదికమీద వున్న పెద్దలకూ, సభలో వున్న మీ ఎల్లరకూ నా నమస్సులు. జగన్మాత శ్రీ వాసవీ దేవికి శత సహస్ర వందనములు.

దోమా వెంకటస్వామిగుప్త గారు వ్యుత్పన్నులైన కవులు. అత్యద్భుత ధారణా శక్తి గల అవధానులు. ఆశువుగా ఆయన పద్యం చెప్తుంటే వ్రాసుకొనేందుకే కష్టంగా ఉండేదట. గుప్తగారు ఆ కాలంలో బహుళ ప్రచారంలో వున్న సాహిత్య ప్రక్రియ లన్నింటిలో రచనలు చేశారు. 23 పద్య గ్రంథాలను, 9 వచన గ్రంథాలను, 5 యక్ష గానాలను వ్రాశారు. రవీంద్రుని చిత్ర రచనను తెనిగించారు.

ఆయన తన జీవిత కాలంలో 50 వేలకు పైబడి పద్యాలను వ్రాశారు. మూడు వందలకు పైన శతావధానాలను చేశారు. ఆనాటి మన రాష్ట్రములోనే కాక పొరుగు రాష్ట్రాలన్నింటిలో కూడ గుప్త గారు శతావధానాలను, అష్టావధానాలను చేసి అనేక ప్రశంసలను, పలు స్వర్ణ పతకాలను అందుకొన్నారు. గజారోహణ, గండ పెండేరాది గౌరవాలను పొందారు. వీరు చేసిన ఈ సాహిత్య కృషికి గుర్తుగా ఈ పీఠాన్ని ఏర్పాటు చేశాము. కడప జిల్లా రిజిస్ట్రార్ గారి ఆఫీసులో ఈ పీఠము 1991లో 208 నెంబరుగా రిజిష్టరైంది.

గుప్త గారి ముద్రిత, అముద్రిత రచనలను ప్రచురించుట, గుప్తగారి రచనల మీద పరిశోధన చేయు వారికి వీలైనంత ప్రోత్సాహాన్ని అందించుట, గుప్త గారి పేర స్మారకోపన్యాసాలు ఏర్పాటు చేయుట, సాహిత్యంలో విశేష పరిశ్రమ చేసిన వారికి వెంకటస్వామి గుప్త అవార్డును ఇచ్చుట మొదలగునవి ఈ పీఠము యొక్క ప్రధానోద్దేశ్యాలు.

ఈ పీఠానికి రు.5,116/-లు ఇచ్చిన వారు ప్రధాన పోషకులుగాను, రు.1,116/-లు ఇచ్చిన వారు మహారాజ పోషకులుగాను, రు.516/-లు ఇచ్చిన వారు రాజ పోషకులుగాను, రు.216/-లు ఇచ్చిన వారు పోషకులు గాను, రు.116/-లు ఇచ్చిన వారు జీవిత సభ్యులుగాను ఉంటారు. ఈ పీఠానికి ఇంత వరకూ 40 వేల వరకూ నిధి వుంది.

ఈ పీఠం తరఫున ప్రతి యేడూ గుప్త గారు పరమ పదించిన ఫిబ్రవరి 12న

వైశ్యప్రబోధిని, మార్చి 1997

"వెంకటస్వామి గుప్త అవార్డు" అను పేర ఒక అవార్డును ఇవ్వాలని నిర్ణయించాము. ఆ నిర్ణయాన్ని విని హర్షిస్తూ మద్రాసు వాస్తవ్యులు శ్రీ డి.సాయినాథ్ గుప్త గారు, విజయా బాడీకేర్ ప్రాడక్ట్స్ అధినేతలు శ్రీ సురేంద్రనాథ్ గారలు తలకొక రు.1500/-లు చొప్పున 5 సంవత్సరములు వరుసగా ఇచ్చుటకు అంగీకరిస్తూ ఈ రెండవ సంవత్సరానికి కూడా వారిద్దరూ కలిసి రు.3,000/-లు విరాళంగా పంపారు. వారిద్దరకూ ఈ పీఠము తరపున కృతజ్ఞతలు సమర్పిస్తున్నాము. ఉదార హృదయులైన పై ఇద్దరూ తమంతట తామే ముందుకు వచ్చి ఇచ్చిన విరాళ మొత్తంతోనే ఈ సభలో 'శతావధాన సార్వభౌమ', 'అవధాన కళాతపస్వి' శ్రీ మేడసాని మోహన్ గారికి ఈ పీఠం తరపున శ్రీ దోమా వెంకటస్వామి గుప్త అవార్డు - 1997ను బహూకరిస్తున్నాము.

ఈ పీఠము యొక్క నిధికి సహకరించిన వారందరికీ ఈ పీఠము తరపున మా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాము. ఈ పీఠము తరపున తలపెట్టిన గుప్త గారి శ్రీ వాసవీ కన్యకా పురాణ ముద్రణకు ఇంతవరకు రు.6644/-లు విరాళాలుగా వచ్చాయి. నంద్యాల వాస్తవ్యులు శ్రీ ఐ.రామయ్య గారు రు.2500/-లు ఇందుకు విరాళంగా ఇచ్చి సహకరించారు. ఈ పురాణ ముద్రణకు సహకరిస్తున్న వారలకు ఈ పీఠము తరపున ధన్యవాదములు సమర్పిస్తున్నాను. గుప్త గారి శ్రీ కన్యకా పురాణాన్ని కంపోజ్ చేయడమూ, ప్రూఫ్ చూడడమూ జరిగింది. ప్రూఫ్ రీడింగులో జరిగిన అలస్యమువల్ల ఈ కార్యక్రమములో ఆ గ్రంథాన్ని ఆవిష్కరింప జేయాలను కొన్న మా అభీష్టము నెరవేర నందుకు విచారిస్తున్నాము.

గుప్త గారు వ్రాసిన కొన్ని అముద్రిత గ్రంథాలను అనంతపురం జిల్లా కల్లూరు వాస్తవ్యులు, పారిశ్రామిక వేత్తలు శ్రీ రాధాకృష్ణయ్య గారు సేకరించి ఈ పీఠానికి ఇచ్చారు. ఇందుకు శ్రీ రాధాకృష్ణయ్య గారికి ఈ పీఠము తరపున కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాము. గుప్తగారు వ్రాసిన పద్య గ్రంథాలన్నింటిలో అతి పెద్దది బ్రహ్మవైవర్త పురాణము. ఈ పురాణాన్ని మూలముతో తిరిగి పరిచూచి, తగిన సలహాలు ఇచ్చుటకు శతావధాని సరస్వతీ పుత్రులు శ్రీ సి.వి. సుబ్బన్న గారి ఆధ్వర్యమున ముగ్గురు పండితులతో కూడిన ఒక కమిటీని ఏర్పరచనున్నాము. పురాణ ముద్రణకు రెండు లక్షలకు పైబడి వ్యయం అవుతుందని అంచనా.

గుప్తగారు వ్రాసిన మూకపంచశతిని ముద్రించుటకు వీలుగా కంపోజ్‌చేసి వుంచాము. ఆ పంచశతిని నాలుగైదు భాగాలుగా ముద్రించి పాఠకులకు అందించాలని కూడా ఈ పీఠము ప్రయత్నిస్తోంది. మా ఈ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి వి ఆహ్వానితులకు, శ్రోతలకు మరియు ఎందరో మహానుభావులు వారందరికీ నా

నమస్సులు.

జగన్మాత శ్రీ వాసవీ దేవికి మరియొక తూరి నమస్సులు సమర్పిస్తూ మీ నుండి సెలవు తీసుకొంటున్నాను.

కడప వైశ్య ప్రముఖులూ, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రిటైర్డు సెక్రటరీ శ్రీ నాగెళ్ళ వెంకట రమణయ్య గారి కుమారులు చి॥ రమేశ్, బి.ఫార్మా., గారి వివాహం, కర్నూలు వాస్తవ్యులు శ్రీ యెలిశెట్టి భద్రయ్య గారి కుమారులు శ్రీ బ్రహ్మయ్య గారి కుమార్తె చి॥ లత, బి.కాం., గారితో 9.2.1997వ తేదీన కర్నూలు పూల బజారులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవ్యాలయములో వైభవంగా జరిగింది.

గమనిక : ఈ శీర్షికలో ప్రకటన కావాలనుకొనే వారు రూ.116/-లు డి.డి. లేక యం.ఓ. ద్వారా పంపుచూ అవసరమైన వివరాలను వివరంగా వ్రాయాలి.

వైశ్య ప్రబోధిని యాజమాన్యం, తదితర వివరాలు
ఫారం 4 (8వ నిబంధన చూడండి)

1.	ప్రచురణ స్థలం	వాసవీ ప్రింటర్సు, జయనగర్ కాలనీ, కడప.
2.	ఎంత కాలానికి ఒకసారి ప్రచురణ జరిగేది	నెలకు ఒకసారి
3.	ముద్రాపకుని పేరు	శ్రీ పి. లక్ష్మీకాంతం శ్రేష్ఠి
	జాతీయత	భారతీయుడు
	చిరునామా	'వాసవీ భవన్', జయనగర్ కాలనీ, కడప - 516 002.
4.	ప్రచురణ కర్త పేరు	పై విధంగానే
	జాతీయ	
	చిరునామా	
5.	సంపాదకుని పేరు	పై విధంగానే
	జాతీయ	
	చిరునామా	

పైన పేర్కొన్న వివరములు అన్నియు యదార్థములు.

కడప.
14.3.1997

సం॥ పి. లక్ష్మీ
ప్రచురణకర్త, సంపాదకులు

శ్రీశైలక్షేత్ర నగర ఆల్ ఇండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం, శ్రీశైలము.
(రిజిష్టర్డు నెం. 25/1960 కర్నూలు)

టెలిగ్రాం అన్ని చోట్ల : "VASAVI", తిరుమలలో "KANYAKAMBA"
టెలిఫోన్ నెం. - మార్కాపురం : 22740, 22004
శ్రీశైలం : 87140, 87114, తిరుపతి : 50030
పుట్టపర్తి : 87240, 87440, తిరుమల : 77682

పై సంఘము ద్వారా నాలుగు క్షేత్రములలో సత్రములు కట్టించి అన్ని రకములైన వసతులు ఏర్పాటు చేసి, శాశ్వతముగా, ఉచిత వసతి, నిత్య భోజనములు ఏర్పాటు చేయులాగున తీర్మానించినాము.

1. <u>వాసవీ సత్రం, శ్రీశైలం</u>

150 టాయిలెట్ ఫర్నిచర్ కలిగిన రూములు, తయారుచేసి 25.12.82 నుండి నిత్యభోజనములు ఏర్పాటు చేసినాము. ప్రతి సం॥లో 2 లక్షల మంది వైశ్యులు ఉచిత వసతి, భోజన సౌకర్యములు అనుభవించుచున్నారు. ఇందులకై విరాళములు రూ.1251-00లు సమర్పించిన, ఇందుకు వచ్చు వడ్డీ మాత్రం అన్నదానమునకు ఖర్చు చేయబడును. దాత ఫొటో, పేరు వేయబడును. దాత కోరిన రోజు భోజన ఉభయం జరుపబడును. రు.100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును. సం॥లో ఒక నెల దాతకు రూము కేటాయించబడును.

15×9 రూముకు రూ.30000-00 అగును. రూము విరాళంయిచ్చిన దాతకు సం॥లో 30 రోజులు ఇవ్వబడును. దాత ఫొటో, పేరు రూములో వేయబడును.

2. <u>వాసవీ నివాస్, పుట్టపర్తి</u>

2 ఎకరముల స్థలములో నిర్మాణం చురుకుగా సాగుచున్నది. 100 రూములు తయారై యాత్రికులకు ఉచితంగా ఇచ్చుచున్నాము. 16.11.95 నుండి నిత్య భోజనములు ఏర్పాటు చేసినాము. వసతి సత్రమునకు గాను రు.1116-00 సమర్పించిన వారి పేరు, ఫొటో కూడా సత్రములో వేయించబడుతుంది. రూ.1,25,000 యిచ్చిన యెడల వారి పేరుతో 30×15 రూమ్ నిర్మించబడుతుంది. దాత ఫొటో, పేరు రూములో వేయబడును. దాతకు 60 రోజులు రూము యివ్వబడును.

అన్నదానమునకు 1. రు.100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును. సం॥లో ఒక నెల రూము కేటాయించబడును. 2. రు.2501-00 సమర్పించిన సం॥లో ఒక పర్వదినం రోజున అన్నదానం దాత పేరుతో జరుపబడును. దాత ఫోటో వేయబడును. 3. రు.1251-00 సమర్పించిన సం॥లో ఒక పర్వదినం కాని రోజున దాత పేరుతో అన్నదానం జరుపబడును.

3. వాసవీ భవన్, తిరుమల

తిరుమలలో నిర్మించనున్న నాలుగు అంతస్థుల భవనములో రెండు హాల్సు 50×100 అడుగులవి (ఒక సెల్లరు, ఒక గ్రౌండు) సదరు హాల్సుకు ఈ క్రింది విధంగా డొనేషన్లు స్వీకరించబడును.

హాల్సు డోనార్సు : 50×12 అడుగుల ఒక అంకణము హాలుకు లక్ష రూపాయలు విరాళము నొసగు దాతలకు రూము డోనార్లు మాదిరిగా పరిగణించి సంవత్సరములో 30 రోజులు రూము యివ్వబడును. 14 అంకణములు పరిమితం.

రు.2116-00 సమర్పించిన వారి డబ్బు వసతి సత్రమునకు ఉపయోగింప బడును.

అన్నదానమునకు రు.100000-00 సమర్పించిన యెడల శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును.

అన్నదానమునకు రు.10116-00 సమర్పించిన సం॥లో ఒక పర్వ దినం రోజునను, రు.5116-00 సమర్పించిన పర్వదినం కాని రోజున సం॥లో ఒక రోజు జరుపబడును

4. వాసవీ నిలయం ఉప్పుటూరు యతిరాజులచెట్టిట్రస్టు, కొత్తవీధి, తిరుపతి.

ఒక భోజనహాలు నిర్మాణంచేసి, వీలైనన్ని అంతస్తులు కట్టి అధునాతనమైన రూములు తయారుచేసి యాత్రికుల సౌకర్యార్థం చేయుటకు ప్రయత్నం జరుగుచున్నది. అందుకొరకై ఈ క్రింది విధముగా దాతలు విరాళములు సమర్పించకోర్తాము. 4.10.95 నుండి నిత్య భోజనములు, వసతులు తాత్కాలికముగా ఏర్పాటు చేసినాము. వైశ్య యాత్రికులు ఉపయోగించుకొన కోర్తాము.

తిరుపతి వసతి సత్రమునకు విరాళములు

రు.60000/-లు రూముకు సమర్పించిన దాతలకు సంవత్సరమునకు 30 రోజులు రూము రిజర్వేషన్ చేయబడును. ఫొటో వేసి, నాపరాయిపైన వారి పేరు చెక్కించ బడును.

రు.10000/-లు సమర్పించినవారికి సంవత్సరమునకు 10 రోజులు రూము రిజర్వు చేయబడును. ఫొటో వేసి నాపరాయిపైన పేరు చెక్కించబడును. (400 మంది వరకు పరిమితం).

రు.5000/-లు సమర్పించినవారికి సంవత్సరమునకు 5 రోజులు రూము రిజర్వు చేసి వీరి పేరు నాపరాయిపైన చెక్కించి బిగించబడును. (400 మంది వరకు పరిమితం).

రు.1116/-లు సమర్పించినవారికి వారి ఫోటో వేసి వారి పేరు నాపరాయిపై చెక్కించబడును.

నిత్య అన్నసత్రమునకు గాను రు.2501/-లు సమర్పించిన యెడల పర్వదినం రోజున అన్న సంతర్పణ, ఉభయం జరుపబడును. వారి ఫోటో వేయబడును. రు.1251/-లు సమర్పించిన పర్వదినం కాని రోజులలో ఉభయం జరుపబడును. రు.100000-00 సమర్పించిన శాశ్వత అన్నదాతగా ప్రకటించబడును. వీరికి సం॥లో 30 రోజులు రూము కేటాయించబడును.

5. వాసవీ ఆర్యవైశ్య బీద విద్యార్థినిధి

మన సంఘము ద్వారా నిరుపేద వైశ్యుల విద్యాభివృద్ధి నిమిత్తం మూలధనం ఏర్పాటుచేసి అందులకు రాబడు వడ్డీని EAMCETలో పాసైన నిరుపేద వైశ్యుల అప్లికేషన్లు తీసుకొని అందులో విద్యార్హతలు ఎక్కువ గల వారికి సహాయము చేయులాగున తీర్మానించినాము.

ఒక వైశ్యుడు మరొక వైశ్యునకు డైరెక్టుగా సహాయం చేసి బాగుపరచే విధానం శూన్యంగా యున్న ఈ సమయంలో ఒక నిరుపేద విద్యార్థిని చదివించి ఉత్తీర్ణుడిని చేస్తే ఆ బీద విద్యార్థి ఇతరులకు సహాయము చేయకున్నా అతని సంతతికి అనగా కొడుకులు మనుమలు వరుసగా చదివించుకొని బాగుపడుదురుగదా! అలా సహాయము జరుగకున్న ఆ బీద విద్యార్థి చదువు లేక అతని వంశ మంతయు నిరుపేద లౌతారు గదా. కాబట్టి ఈ పద్ధతి పూర్తిగా సాగి నిరుపేదలు చదివితే కొన్ని సంవత్సరములకైనా మన వైశ్యులు విద్యావంతులై గవర్నమెంటులోనో, ప్రవేటు సంస్థల్లోనో, వ్యాపారంలోనో, ఇండస్ట్రీస్ ద్వారానో అభివృద్ధి చెందగలరు. కాన సర్వేశ్వరుడు తమకు కలుగ జేసిన ధనములో ఈ క్రింది విధంగా విరాళముల నొసంగ ప్రార్థన.

ఒక లక్ష రూపాయలు సమర్పించిన వారి ఫోటో శ్రీశైలం, పుట్టపర్తి, తిరుపతి సత్రములలో వేయబడును. వారి పేరు నాపరాయి పైన మూడు సత్రములలో వ్రాయబడును. వీరికి సంవత్సరములో 60 రోజులు ప్రకారం మూడు సత్రములలో రూము కేటాయించబడును.

రు.10116-00 సమర్పించినవారు మహారాజ పోషకులు. వీరి ఫోటో పై మూడు సత్రములలో వేయబడును. వీరి పేరు కూడా మూడు సత్రములలో నాపరాయిపైన చెక్కించబడును.

రు.5116-00 సమర్పించిన రాజపోషకులు. వీరి ఫోటో పై మూడు సత్రములలో రెండు చోట్ల వేయబడును. వీరి పేర్లు అదే రెండు సత్రాలలో నాపరాయిపైన చెక్కబడును.

రు.2116-00 సమర్పించిన వారు పోషకులు. వీరి ఫోటో పై మూడు సత్రములలో ఒక సత్రములో వేయబడును. వీరి పేరు నాపరాయిపైన అదే సత్రములో వ్రాయబడును.

రు.1116-00 సమర్పించిన వారు సభ్యులు. వీరి ఫోటో, వీరి పేరు పై మూడు సత్రములలో ఒక సత్రములో నాపరాయిపైన వ్రాయబడును.

పై ధనమునకు వచ్చిన వడ్డీ EAMCETలో పాసై ఇంజనీరింగ్, మెడికల్ సీటు వచ్చిన నిరుపేద వైశ్య విద్యార్థులలో మెరిట్ కల వారికి పంచబడును.

6. <u>శ్రీ వాసవీ అష్టోత్తర శతహోమగుండ చతుర్థ మహా క్రతువు</u> 27.4.97 నుండి 5.5.97 వరకూ విజయవాడ శ్రీ భావనారాయణ కాలేజీలో జరిపించుచున్నాము.

పై యజ్ఞము జరుగు 9 రోజులు, 108 హోమ కుండములతో కుండమునకు 4గురు దంపతుల ప్రకారం చేయబడును. ఈ సందర్భములో ప్రతి రోజు ఉదయం 6-8 వరకు సామూహిక గీతాపారాయణములు, ప్రతి రోజు ఉదయం 8-12 వరకు - మొదటి రోజు శ్రీమన్నారాయణుని దర్శన యజ్ఞం, రెండవరోజు రామకృష్ణ యజ్ఞం, మూడవరోజు అష్టలక్ష్మి యజ్ఞం, నాల్గవరోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి యజ్ఞం, ఐదవ రోజు పుత్రకామేష్టి యజ్ఞం, ఆరవరోజు రుద్రయజ్ఞం, ఏడవ రోజు సప్తశతి, దుర్గాయజ్ఞం, ఎనిమిదవ రోజు శ్రీ లలితాదేవి యజ్ఞం, తొమ్మిదవరోజు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ యజ్ఞం, పూర్ణాహుతి జరుపబడును. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమములు, 4 నుండి 7 వరకు ప్రఖ్యాతి గాంచిన మహాత్ములచే ఉపన్యాసములు, 7-8 వరకు లక్ష దీపాలంకరణలు, 8-10 ఆధ్యాత్మిక ప్రదర్శనలు జరుపబడును. యజ్ఞము చేయు వారందరికీ ఉచిత వసతి, ఉపాహార, భోజనములు, యజ్ఞమునకు కావలసిన వస్తువులన్నియు కమిటివారు ఉచితముగా యివ్వగలరు.

<u>ఇందులకై సమర్పించవలసిన విరాళములు</u>

1. రు.315-00 సమర్పించినవారు 9 రోజులలో ఒక రోజు ఒక కుండమునకు ఒక ప్రక్క కూర్చొని యజ్ఞము చేయవచ్చును.
2. రు.1116-00 సమర్పించినవారు ఒకరోజు ఒక కుండమునకు ఒక వైపు కూర్చుని యజ్ఞము చేయవచ్చును. వీరి పేరుతో 100 మందికి అన్నదానం జరుపబడును. యీ సంఘములో వంశ పారంపర సభ్యత్వము కలదు.
3. రు.2500-00 సమర్పించినవారు ప్రతి సంవత్సరము జరుపు యజ్ఞములో ఒక రోజు ఒక కుండమునకు ఒక వైపు కూర్చుని యజ్ఞము చేయవచ్చును. యీ సంఘములో వంశ పారంపర సభ్యత్వము కలదు.

ఇంకా బియ్యం, పప్పు వగైరా వస్తువులు విరాళములుగా యివ్వవచ్చును.
గమనిక : యజ్ఞం టిక్కెట్లు కావలసినవారు ముందుగా DDలు పంపి ఏ రోజు అయినది వ్రాసి పంపి సీటు రిజర్వు చేయించుకొన కోర్తాము.

ఉత్తర ప్రత్యుత్తరములకు

మూర్తి వెంకటేశ్వర్లు,

సెక్రటరీ, వాసవీ సత్ర సముదాయం, 3-308, మార్కాపురం - 523 316.

N.B. : పై సత్రముల పేరుతో - DDలు కాని, చెక్కులుకాని ఆయా సత్రములకు పంపకోర్తాము లేదా మార్కాపురం అడ్రస్సుకైనా పంపవలెను. ఎవ్వరు అడిగిననూ డబ్బు యివ్వవద్దు. అకౌంటు పేయీ చెక్కులు, DDలు యిచ్చేది. కొంతమంది దొంగలు డబ్బు వసూలు చేయుచున్నారు. గ్రహించకోర్తాము

వైశ్యప్రబోధిని - క్యాలెండరు

(1997 మార్చి 21 నుండీ 1997 ఏప్రిల్ 20 వరకు)

ఆదివారము		23	30	6	13	20
సోమవారము		24	31	7	14	
మంగళవారము		25	ఏప్రిల్ 1	8	15	
బుధవారము		26	2	9	16	
గురువారము		27	3	10	17	
శుక్రవారము	21	28	4	11	18	
శనివారము	22	29	5	12	19	

మార్చి 28 :- గుడ్ ఫ్రైడే

మార్చి 31 రేవతి కార్తె రాక ఉ 12-23.

మార్చి 31 :- పదవీ విరమణ చేయు ఉద్యోగులకు 1997 ఫిబ్రవరి నెలలో చెల్లించిన జీతము - ఆ జీతములో తగ్గించి పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలనూ తెలుపు స్టేట్‌మెంటును అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ మార్చి 31వ తేదీ లోగా చేర్చాలి.

మార్చి 31 :- 1997 ఫిబ్రవరి జీతములపై పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు 23వ నెంబరు ఫారాన్ని అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి చేర్చుటకు చివరి తారీఖు.

మార్చి 31 :- ఆదాయపు పన్ను చట్టములోని 115 K సెక్షను మేరకు లబ్ధి పొందదలచుకొన్న చిల్లర వర్తకుడు (రీటైల్ డీలర్) తన వ్యాపారమునకు సంబంధించిన స్టేట్‌మెంటు ఫారము నెం.4A లేక 4Bని తగిన ఆధారాలతో అందుకు సంబంధించిన ఆదాయపుపన్ను అధికారికి చేర్చుటకు కడపటి తేది.

మార్చి 31 :- ఇంతవరకూ పర్మనెంట్ నెంబరు అలాట్ చేయబడనివారూ, గడచిన 1996-97 ఆర్థిక సంవత్సరములో 'నిల్' రేటుతో విధించదగు ఆదాయపుపన్ను మొత్తమునకు మించని ఆదాయముకలవారూ, 1996-97 ఆర్థిక సంవత్సరములో జరిగిన మొత్తము అమ్మకములు, టర్నోవరూ, గ్రాస్ రిసిప్ట్స్ రూ.50,000/-లకు మించవచ్చునను పన్ను చెల్లింపుదారుడూ, ఆదాయపు పన్ను చట్టము క్రింద పొందవలసిన పర్మనెంట్ అకౌంట్ నెంబరును పొందుటకు దరఖాస్తు చేయుటకు చివరి తారీఖు.

ఏప్రెల్ 8 :- ఉగాది - ఈశ్వరనామ సంవత్సరారంభం - దుకాణాలు - సంస్థలు, కర్మాగారాలు - సంస్థలలో పనిచేయు ఉద్యోగులకు జీతముతో కూడిన సెలవు దినము.

ఏప్రెల్ 13 :- అశ్వనీ కార్తె రాక రా 1-26. - సౌర (అరవ) సంవత్సరాది.

ఏప్రెల్ 15 :- చెక్కు ద్వారా అమ్మకం పన్నును చెల్లించు వర్తకులు చెక్కుతో బాటు A-2 రిటర్నును అందుకు సంబంధించిన అమ్మకం పన్ను శాఖాధికారికి చేర్చుటకు ఆఖరు రోజు.


ఏప్రెల్ 16 :- శ్రీరామనవమి.

ఏప్రెల్ 20 :- A-2 రిటర్నును చలానాతో బాటు అందుకు సంబంధించిన అమ్మకం పన్ను అధికారికి చేర్చుటకు చివరి తారీఖు.

23, 30, 6, 13, 20 ఆదివారాలు

నన్ను మీ టేబులుపై ఉంచుకోండి. ఈ నెల అంతా మీకు కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంటాను.





Sri Sai Sadan (MEDA'S GUEST HOUSE)

SBI - Hanuman Temple Main Road, Puttaparthi - 515 134.
Anantapur Dist. (A.P.) India.
Ph : 08555-87507, 87508 Fax : 08555-87508

1. Every suit is provided with Pantry, Drawing cum Dining Hall, Bed Room, Sitout and attached toilet.
2. Every suit is equipped with Fridge, Telephone, Geyser.
3. Spacious Bhajan/Meditation Hall on the top floor is provided for devotees.
4. Air-conditioned Suits are also available.
5. A pure vegetarian Restaurant with South Indian, North Indian & Continental dishes.
6. STD, ISTD, FAX Facilities.
7. A Doctor on call.
8. Safety Lockers.
9. Ample parking space.
10. Prompt service and best facilities at affordable Tariff.

Registered Office :
6-3-609/161, Anandnagar Colony, Hyderabad - 500 004.
Phones : Off : 3394320 Res : 3313796 (STD : 040) Fax : 39432

శ్రీమతి పంగులూరు సీతమ్మ చారిటబుల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (రి), తిరుపతి.

తిరుపతి వాస్తవ్యురాలు మహాసాధ్వి- శ్రీమతి పంగుల్రూరు సీతమ్మ గారు తిరుపతి పట్టణము బైరాగి పట్టెడలో తనకు గల 42 ఎకరాల భూమినీ, తిరుపతి పట్టణము క్రొత్తవీధిలోని విశాల భవనాన్నీ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి దోహదపడు ధర్మ కార్యాలకు ఉపయోగించమని "టెస్టుమెంటరీ ట్రస్టు"గా 70 ఏండ్లకు పూర్వము వీలునామా వ్రాసి స్వర్గస్తులయ్యారు. ఇప్పటి విలువ ప్రకారము ఈ మొత్తము ఆస్తి ముప్పై (30) కోట్లకు మించుతుంది.

దురదృష్టవశాత్తూ ఆ మహాసాధ్వి టెస్టుమెంటరీ ట్రస్టును ఏర్పాటు చేస్తూ ఆశించిన ప్రయోజనాలు కార్య రూపములో పెట్టు ప్రయత్నాలు జరగక పోగా, మిస్‌మేనేజ్‌మెంట్ చేసి, ఆ ఆస్తినే హరించు ప్రయత్నాలు జరిగాయి. ఆమె సంకల్పబలం వల్లా, యావదార్య వైశ్యుల అదృష్టం వల్లా 4.10.1996న ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారు ఇచ్చిన తీర్పు ఫలితంగా హరించబడనున్న ఆ ఆస్తి రక్షింప బడింది. ఆ తరువాత సరిక్రొత్తగా ఉత్పన్నమైన కొన్ని జటిల సమస్యల వల్ల ఆ ట్రస్టు ముందుకు అడుగు వేయుటలో కొంత ఆలస్యము జరిగింది. ఇంతలో తిరుమల - తిరుపతి దేవస్థానము వారు వారి స్వప్రయోజనాల కొఱకు అనగా రోడ్లకూ, నర్సరీలకూ వారిచే నిరాశ్రయులైన కొంత మందికి ఆశ్రయము కలిగించుటకూ వారి అవసరములకు మించి భూములు ఉన్నప్పటికీ, ఒక పెద్ద కమ్యూనిటీ అయిన ఆర్య వైశ్యులకు అంకితం చేయబడిన ఈ ట్రస్టు భూములను స్వాధీనము చేసుకొన వలయునని అక్రమమైన, చట్ట విరుద్ధమైన నోటిఫికేషనును జారీచేసి యున్నారు. తాము చెప్పే ప్రయోజనాలకు తగినంత కన్నా మించి, వారికి భూమి ఉండి కూడ వైశ్యజాతి అభ్యున్నతికి దోహదపడు ధర్మ కార్యాలకు ఉపయోగపడునట్లు, ఒక పెద్ద కమ్యూనిటీకి అంకితం అయిన ఈ ట్రస్టు భూములను ధర్మా, ధర్మ విచక్షణ లేకుండా, టి.టి.డి. వారు స్వాధీనం చేసుకోవాలను కోవడం మిక్కిలి శోచనీయం. స్వామి వారికి అత్యంత ప్రియమైనది ధర్మం. దీనికి కట్టుబడి ఉండవలసిన దేవస్థానము వారు ఈ ధర్మానికి భంగము కలుగునట్లుగా తమ విధులను నిర్వర్తించాలి అనుకోవడం మిక్కిలి గర్హనీయం. ఈ దారుణ చర్యను ఐక్యంగా, సమర్థవంతంగా, ధీరోదాత్తంగా, ప్రతిఘటించవలసిన బాధ్యతా, కర్తవ్యమూ ఆవశ్యకతా ఇప్పుడు ఆర్యవైశ్యులందరి మీద పడింది.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి విశేషంగా తోడ్పడాలని కామధేనువు వలె ప్రసాదించిన ఈ ఆస్తిని కాపాడుకోలేకపోతే భావితరాల వారు క్షమించరు. ఈతరం వైశ్యుల చేత కాని తనానికి నిదర్శనంగా మిగులుతుంది. సంఘటిత శక్తిని ప్రశ్నార్థకం చేస్తుంది. టి.టి.డి. వారు మన ఆర్యవైశ్య జాతికి తల పెట్టిన అన్యాయ, అక్రమ, అధర్మ క్రియలను ప్రతిఘటించుటకు **23.3.1997వ తేదీ ఆదివారం ఉదయం గం.10.30 నిముషములకు తిరుపతి పట్టణము కొత్తవీధి లోని వాసవీ నిలయం - ఉప్పటూరు యతిరాజుల శ్రేష్ఠి ట్రస్టు భవనములో** ఒక విస్తృత సమావేశము ఏర్పాటు చేయబడింది.

శ్రీమతి పంగులూరు సీతమ్మ చారిటబుల్ డెవలప్‌మెంట్ ట్రస్టు ప్రెసిడెంట్ డాక్టర్ సుంకు బలరాంగారు ఈ విస్తృత సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ప్రముఖ న్యాయవాదులు, శ్రీ నంబూరు రామమోహన్ రావు, రిటైర్డు కలెక్టర్ శ్రీ జి.నారాయణరావు, శ్రీ వాసవీ నిత్యాన్న సత్రముల సముదాయం కార్యదర్శి శ్రీ మూర్తి వెంకటేశ్వర్లు ప్రభృతులు ఈ సమావేశములో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారు.

టి.టి.డి. వారు తలపెట్టిన ట్రస్టు భూముల స్వాధీనాన్ని వ్యతరేకించి ఆస్తిని కాపాడు కొనుటకు అవసరమైన తీవ్రమైన నిరసనలూ, ర్యాలీలు, ప్రాసెషన్సూ, మొదలగునవి జరుపుటను గురించి చర్చించుటతో బాటు భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుట.

ట్రస్టు ఆశయాలను అమలునకు తెచ్చేందుకు వీలుగా, నిర్మాణ సంఘము ఏర్పాటునూ, పథకముల (స్కీమ్సు) రూపకల్పననూ గురించి, చర్చించి నిర్ణయించుట - మొదలగునవి ఈ సమావేశములోని చర్చనీయాంశాలు.

ఈ బృహత్ సమావేశములో తప్పక పాల్గొని ఆర్యవైశ్యుల సంఘటిత శక్తినీ, అన్యాయాన్ని ప్రతిఘటించుటలో గల సామర్థ్యాన్నీ ఋజువుపరచు కోవలసినదిగా రాష్ట్ర, రాష్ట్రేతరాలలోనున్న ఆర్యవైశ్యులనూ, పలు రకాల పేర్లతో స్థాపించబడిన వివిధ ఆర్యవైశ్య సంఘాల, మరియు రాష్ట్రస్థాయి వైశ్య సంఘాల నాయకులనూ ఆహ్వానిస్తున్నాం.

పరిస్థితి తీవ్రతను అర్థం జేసుకొని తప్పక సమావేశములో పాల్గొనమని మరీ మరీ కోరుచున్నాము.

బి. ఆదినారాయణ శ్రేష్ఠి
ప్రధాన కార్యదర్శి

ఈ పత్రిక గత (ఫిబ్రవరి) సంచికలో "విమర్శలో విజ్ఞతను పాటించాలి" అను వ్యాసాన్ని ప్రచురించాము. వ్యాస రచయిత శ్రీ బెల్లంకొండు వెంకట సుబ్బయ్య పేరును ఇంటి పేరు లేకుండా వెంకట సుబ్బయ్య అని మాత్రమే ప్రచురించాము. తెలుగుసీమ ఈ వ్యాసాన్ని "వైశ్య ప్రబోధిని సోత్కర్ష"గా భావించింది. "ఇంటి పేరు లేని వెంకట సుబ్బయ్య ద్వారా కూని రాగాలు నొక్కించు కోవడం" అని కూడ వ్రాసింది. శ్రీ వెంకట సుబ్బయ్య గారు వ్రాసిన - ఆ వ్యాసాన్ని యధాతథంగా ఇక్కడ ప్రచురిస్తున్నాం. తెలుగు సీమలోని "కూని రాగాలు" - "నొక్కించు కోవడము" - లోని వాస్తవాన్ని పాఠకులను గ్రహించ గోర్తున్నాము.

వ్యాసం మొదటి పేజీ మార్జిన్ లోని వ్రాతలను గమనించండి.

- సంపాదకులు.

విమర్శలో విజ్ఞతను పాటించాలి.

[illegible]

-2-

1977 [illegible]

[illegible]

[illegible]

గుప్తగారి శ్రీ కన్యకా పురాణ ప్రచురణకు తోడ్పడండి

సాహిత్య పీఠం విజ్ఞప్తి

మహాకవులు, అవధాని శేఖరులు శ్రీ దోమా వెంకటస్వామిగుప్త గారు వ్రాసిన శ్రీ కన్యకాపురాణ ప్రచురణను పై పీఠం వారు ఆరంభించారు. రూ.116/-లు పంపి ఈ ప్రచురణకు తోడ్పడవలసిందిగా పై పీఠము వారు విజ్ఞప్తి చేస్తున్నారు. రూ.116/-లు పంపిన వారికి ఒక ప్రతిని పంపుతారు. అట్టివారు పీఠములో జీవిత సభ్యులుగా కూడ ఉంటారు. రూపాయలను డి.డి. ద్వారా పంపువారు ఆ డి.డి.ని 'శ్రీ దోమా వెంకటస్వామి గుప్త సాహిత్య పీఠము' పేర ప్రొద్దుటూరులోని ఏ షెడ్యూలు బ్యాంకులో నైనా నగదు అగునట్లుగా, శ్రీ దోమా వెంకటస్వామి గుప్త సాహిత్య పీఠం, కేరాఫ్ వైశ్య ప్రబోధిని కార్యాలయం, జయనగర్ కాలనీ, కడప - 516 002 అడ్రసుకు పంపాలి. రూపాయలను యం.ఓ. ద్వారా పంపు వారు నేరుగా పై అడ్రసుకే పంపవచ్చు.

గుప్త గారి గ్రంథాలు వెలుగు చూచుటకు తోడ్పడడం ప్రతి వైశ్యుడూ తమ విధిగా, కర్తవ్యంగా భావించాలి.

రు.6528-00 అక్టోబర్ సంచికలో మొత్తము.

రు.116-00 శ్రీ యేల్చూరి బాల సుబ్రమణ్యం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా.

రు.6644-00 మొత్తం.

పరమేశ్వరీ ధర్మపరిపాలనా సంస్థ, తిరుమల

73-ఎ, శాంతోమ్ హైరోడ్, మద్రాసు - 600 028.
ఫోన్ : 4942074, 4941973

◻ విజ్ఞప్తి ◻

అయ్యా,

మా ట్రస్టు బోర్డువారు నూతనముగా విరాళములు వసూలుచేయుటకు క్రింద ఉదహరించిన ప్రకారము తీర్మానించారు.

"వైకుంఠ నివాసం" స్కీము - 1995 రు.10,116/- లు.

500 సభ్యులు మాత్రమే. పై సత్రమునందు వీరి జీవిత పర్యంతం సంవత్సరమునకు 3 రోజులు వారికిగాని, వారి అనుమతి పొందిన ఆర్యవైశ్యులకు మాత్రమే రూము ఉచితముగా యివ్వ బడును ఉచితమనగా కనీస మెయిన్‌టెనెన్స్ చార్జి ట్రస్టుబోర్డువారు అట్టి సమయములలో నిర్ణయించిన ప్రకారము వసూలు చేయబడును. సంవత్సరమనగా ఏప్రిల్ 1-వ తేది నుండి మార్చి 31-వ తేది వరకు, తిరుమల చేరుటకు 10 రోజులు ముందుగా రిసెప్షనిస్టు, దక్షిణ ఇండియా ఆర్యవైశ్య శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ధర్మపరిపాలనా సంస్థ, రింగ్ రోడ్డు, తిరుమల అనే అడ్రసుకు తెలియపరచవలెను. ఒక తేదీన ఒకరికి మాత్రమే వ్రాసి పంపవలెను. మరొకరికి వ్రాసి పంపకూడదు. ఏ కారణముచేతనైనా ప్రయాణము నిలిపినచో టెలిగ్రామ్ ద్వారా క్యాన్సిల్ అని కనీసం ఒక రోజు ముందు రిసెప్షనిస్టుకు తెలియపరచవలెను. అలా తెలియపరచనిచో ఒకరోజు మీ కోటాలో తగ్గించ బడును. మైనరు దాతలు అంగీకరింపబడరు ఎవరు ముందు పంపెదరో వారిని నిర్ణీత పరిమితి లోపలే తీసుకోబడును. తర్వాత పంపినవారికి నిర్ణీత పరిమితి దాటితే వారి డి.డి.లు వారికి వాపసు పంపబడును. పూర్తి మొత్తం ఒకేసారి పంపవలెను.

డి.డి.లు పై సంస్థ పేరుతో మద్రాసు ఆఫీసు అడ్రసుకు "అక్కౌంటు పేయి"లో పంపవలెను. అప్లికేషన్ పూర్తిచేసిన దాత సంతకము తోనే పంపవలెను. వారికి బదులు యితరులు చేసిన చెల్లదు. విశేష పర్వదినములలో రిజర్వేషను ముందుగా చేయబడదు. రిసెప్షనిస్టు అప్పటి పరిస్థితులను బట్టి ఖాళీగా వున్నచో యిచ్చెదరు.

ఇట్లు

దక్షిణ ఇండియా ఆర్యవైశ్య శ్రీ వాసవీ కన్యకా
పరమేశ్వరీ ధర్మ పరిపాలనా సంస్థ.

ఆర్.ఆర్.నాథం
మేనేజింగ్ ట్రస్టీ

ఇదో నా కృషి - ఇవిగో సాక్ష్యాలు

వైశ్య సమాజాభ్యున్నతే జీవిత ధ్యేయంగా 28 ఏండ్లుగా కృషి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఈనాటి ఈ ఉన్నత స్థాయికి చేరుకొనేందుకు కేవల పత్రికా నిర్వహణతోనే సరిపుచ్చుకోక వ్యక్తిగతంగా కూడ శక్తికి మించి శ్రమించాను. ఇవిగో ఋజువులు. మహాసభ అధ్యక్ష పదవికి ఇంతకన్నా అర్హతలు కావాలా?

ఒక వ్యక్తి తన కృషికి లభించిన ప్రశంసలను అవసరం వచ్చినపుడు బహిర్గతము చేయడము అపరాధమా? దాన్ని విజ్ఞులు స్వోత్కర్షగా భావిస్తారా? భావించేవారిని ఏమనాలో మీరే చెప్పాలి.

– మీ లక్ష్మీకాంతం శ్రేష్ఠి.

K. ROSAIAH
LEADER OF THE OPPOSITION
A. P. LEGISLATIVE COUNCIL

LEADER OF THE OPPOSITION. A.P LEGISLATIVE COUNCIL
सत्यमेव जयते

PHONES: OFF 35709
RES. 35784
COUNCIL BUILDINGS
HYDERABAD-500 004

DATED 12-8-1984.

ప్రియమైన శ్రీ లక్ష్మీకాంతంకు,

ఆశీర్వచనములు. 9-8-84 న

[illegible]

శ్రీ శ్రీ[illegible] గారికి వ్రాసిన ఉత్తరంలోని

నేను [illegible] పేర్లు వ్రాసిన [illegible] గారి [illegible]
మొదట [illegible] అనునది స్పష్టంగా తెలియని
నాకు [illegible] అర్థం కాలేదు. అర్థం చేసుకొని అంత
మీరు [illegible] అనుకుంటున్న
[illegible] ఒకటే [illegible] నాది. చదివినపుడు నాకు
[illegible] అనిపించింది. నిన్న కేవలం ఒక పత్రిక సంపాదకునిగా
నేను భావించలేను [illegible] సంఘాలు [illegible] నిర్వ-
హకులను ఒక [illegible] మాత్రమే [illegible] అను నా అభిప్రాయం
[illegible] నాకు [illegible] మన్నించవలెను. సర్వ-

[illegible] రకంగా [illegible] గలవు [illegible] పైగా సభ్యు-
ని [illegible] తప్పు [illegible] గారు కొన్ని
విషయాలలో అభిప్రాయ భేదము ఉంటే వచ్చును. కాని వాటిని
అంతవరకే పరిమితం చేసుకోవాలి. దూరం పోయి [illegible]
[illegible] ఒక వ్యక్తికి సంబంధించినవి కావు. [illegible]
సంబంధించినది. [illegible] వ్యక్తులు [illegible]
[illegible] వచ్చు. అంతమాత్రం చేత వారిని ఇంత దూ-
రం [illegible] అర్థం చేసుకొనకపోయినను. ఏమైనా
మనం కలుసుకొనినపుడు వివరంగా మాట్లాడుకుందాం.
పిల్లలకు, మిత్రులకు నా అభినందనలు. సెలవు.

Sri P. Laxmikantam Sastry
Editor, Vysya Prabodhini
Sankarapuram
Cuddapah - 516002.

K. Rosaiah,
M. L. C.,

PHONE: 688
TENALI-2

D/ 13-1-76.

ప్రియమైన శ్రీ లక్ష్మీకాంతయ్యకు,

నమస్తే. నీ సుదీర్ఘమైన

ఉత్తరం అందినది. [illegible]

[illegible]

Yours affectionately,
K. Rosaiah

([illegible])

కె. [illegible]
M.L.C

హైదరాబాదు,
16-5-75

మాన్యులు శ్రీ లక్ష్మీకాంతం శ్రేష్ఠి గారికి,

నమస్తే. ఈ రోజు నేను శ్రీ
దండు బాలనరసయ్య శ్రేష్ఠి, కె. వి. సుబ్బ శ్రేష్ఠి [illegible]
గారలు కలిసి ముఖ్యమంత్రిని కలుసుకొని [illegible]
వాసవీ దేవాలయ [illegible] మహాసభను 4-6-75
న 10 గం||లకు ప్రారంభించుటకు అంగీకరించిరి.
మనం చెప్పిన తేదీ మార్చుకుని [illegible]
[illegible] ఉన్నారు. సన్నాహాలు [illegible]
ఉండుటగాను ప్రత్యేకంగా 25-5-75 నా 4 గంట
వాసవీ కేంద్రంలో ఒక సమావేశము [illegible]
[illegible] తప్పక 25/5 న రావలెను
అన్ని [illegible] స్వయంగా మాట్లాడవలెను.

మీరు [illegible] నవతరంతో
[illegible] జాప్యం. [illegible]
గారికి [illegible].

మా [illegible] సభ వార్తను వైశ్య ప్రబోధిని
లో ప్రచురించి [illegible] ఉన్నారు.
మా [illegible] పెద్ద సంఖ్యలో సమకూర్చి [illegible]

K. Rosaiah,
M.L.C.

PHONE: 688
TENALI-2
D/ 2-7-75.

ప్రియమైన శ్రీ లక్ష్మీకాంతం శ్రేష్ఠికి,

నమస్తే. కులాసాగా చేరితిమి.
కడప జిల్లా పర్యటనలో మీ పాత్ర మరువరానిది.
మీ కృషికి నా ధన్యవాదములు. వైశ్యమహాసభ
జాగృతం కావటానికి మీలాంటి వారి నిరంతర
కృషి ఎంతైనా అవసరం. మనం కలిసి నడచిన
ఆ రోజులు మధురంగా గుర్తుండిపోయినవి.

సెలవు.

శ్రీ ప్రకాష్ నందం గారు తన
కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

yours Sincerely,
K. Rosaiah

Sri. P. Lakshmikantam Sastry
Editor
Vysya prabodhini

K. ROSAIAH,
M.L.C.,



Phone : 688
TENALI - 522 202

D/______________

తప్పు ఏం చేస్తాం! మంచి కారణం!

నీ పరిస్థితిని నా లాంటి వారం అర్థం చేసుకోవాలి. అలాగే ఎటువంటి వారి భావాలను నీవు అర్థం చేసుకోవాలి. ఒక తేజ - తెలుగు విమర్శ ప్రపంచానికి బొక్క తెలుగు - అది ఏరకమైన పాతుకుపోయిందో గా ప్రచురించి పరిశీలించి చూస్తే ఎలా ఉందో నీ ఆలోచన కొంత స్పష్టం అవుతుంది.

మహోపాధ్యాయ గురించి నీ ఆలోచన లలో మార్పు కొంచెం కాల సందర్భం. ము మధ్యంతరము రంగంలో సమస్య జనకనే వనే కొంత ఎక్కువయింది. దీని అభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాల లో తొందరపడకుండా జాగ్రత్తగా సాగుతాను.

ఇప్పటికే నేను చర్చించాను:

వ్యాసం పంపించమన్నావు. చాలా కాలం తర్వాత నే. కాని నేను క్షేమంగా ఉన్నాను

తెలుగు లో రాయడానికి ఉపయోగపడే తెలుగులో Exemptions కు నిర్ణయించిన ప్రత్యేక సమయం ఉన్నది; ఉద్యోగము చూసుకొనుము;

నేను అంటూ ఉన్నాను. మహోపాధ్యాయ వరకు సెప్టెంబరు 25, 26 లలో రావచ్చు. ఏమైనా ఆ సమయంలో ప్రత్యేక ప్రయత్నం ఒక వ్యాసం వస్తే మంచిది కదా! నేను 4, 5 తేదీల లో అనంతపురంలో 6, 7 లలో గుంటూరు వస్తాను.

నీకు నీ కొత్త ఉద్యోగం గురించి ఇంతగా నేను ప్రయత్నించాను. కాని తప్పదు నీవే ఒకసారి ప్రయత్నం చేసి వ్యాసం పంపించు. నేను చాలా ఇష్టం అనుకుంటే నాకు పంపించవచ్చు. నేను పంపుతాను నీకు అవసరమైతే. వివరాలు 4, 5 తేదీలలో ఉంటే అవకాశం ఉంటే మనం కలుద్దాం. అక్కడ కూడా కలుసుకుంటే ఎక్కువ కాలం గడపవచ్చు.

yours sincerely.

K. Rosaiah.

K. ROSAIAH,
M. L. C.

No. 145. New
M. L. As' Quarters.
HYDERABAD

Date: 8-7-76.

ప్రియమైన శ్రీ లక్ష్మీకాంతంగారు

నమస్తే. అనంతపురం

[illegible]

Yours Sincerely,

K. Rosaiah

[illegible] శ్రీ K.C.

[illegible]

K. Rosaiah

శ్రీ రోశయ్య గారు ఒక్కరే కాదు. నా కృషిని ప్రశంసిస్తూ మరికొందరు పెద్దలు వ్రాసిన ఉత్తరాలు కూడ ఉన్నాయి. పెద్ద గ్రంథమౌతుందని ప్రస్తుతానికి ప్రచురించలేదు.

(గత సంచిక తరువాయి)

34. శ్రోతవ్యులారా! యీభావ మంగీకరించుటకు మీరేల సంకోచించెదరు. హిందువులారా! మీరు శంకరాచార్యుని గాని, రామానుజాచార్యునిగాని, మధ్వాచార్యునిగాని, వల్లభాచార్యునిగాని, నీలకంఠాచార్యునిగాని యేగురువు ననుసరించినను విఘ్నేశ్వరపూజయు, విష్వక్సేన పూజయు నెల్లరాచరించుచునే యున్నారు. మీరచ్చట చదువు శ్లోకమేమో మీకు జ్ఞాపకమున్నదా? అది ముఖ్యముగా గమనింప వలసినది. కాలమున్నంతవరకు పదే పదే ధ్యానింపవలసినది. "పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవా, త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల అన్యథా శరణన్నాస్తి త్వమేవ శరణమ్మమ తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్షజనార్దన" నేను పాపిని. పాపకర్మల చేయువాడను. నా యాత్మ పాప పరిపూర్ణమైనది. నేను పాపములో బుట్టితిని. ఓ దేవా! దయగలిగి నన్ను రక్షింపుము. నిన్ను శరణుజొచ్చువారి నెల్లరను నీవే రక్షించువాడవు. నాకు వేరు శరణ్యములేదు. నీవు మాత్రమే నాకు శరణ్యము. కాన నోదయామయుడవైన ప్రభూ! రక్షింపుము. రక్షింపుము.

35. సోదర సోదరీమణులారా! బైబిలు, వేదముల యొక్క బోధలొక్కటే యనుటకు మీకు సందేహము గలదా!

36. కీర్తనలలో దేవుడే మనకు శరణ్యమనియు కష్టకాలము నందు, సంతోషజనకమైన సహాయమనియు గాన భయపడ నవసరము లేదనియు జెప్పి యున్నాడు. దాని ననుసరింపుడు. మీరు రక్షింపబడెదరు.

37. దేవతా యనుపదమును గైకొనుడు. మనమిప్పుడు దానియర్థమేమని దలచుచున్నాము. ముప్పదిమూడుకోట్ల దేవతలని కొందరాక్షే పించుచున్నారు. ఔను, యున్నమాట సత్యము. అచ్చట దేవతయనగా నర్థమేమి? మనకు ముప్పది మూడుకోట్ల దేవతలు లేరు. దైవమొక్కడే కాని ముప్పదిమూడు కోట్లుగాదు. ఇంకెక్కువ దేవతలున్నారు. ఇంగ్లీషులో "గాడ్" అనుపదము దేవతయను పదమునకు సరియైన భాషాంతరీకరణముగా దీని నేను నొక్కివక్కాణింపుచున్నాను. దేవతయనునది దివ్ (ప్రకాశించుట) అనుధాతువు నుండి యుత్పత్తియయినది. పాణిని "దివ్" అనగా క్రీడ. అనగా విజిగీష వ్యవహారజ్యోతి మోదమదస్వప్న కాంతిగతి యనిజెప్పి యున్నాడు. కనుక "దివ్" అనుపదమునకు తొమ్మిదర్థములు గలవని మీకు దెలియుచున్నది. దేవతయనగా నీతొమ్మిదింటిలో నేదియైన యర్థము గావచ్చును. దైవమునకు (God) గూడా చెందవచ్చును. మరి కొన్ని సందర్భములందు నీపదము ప్రయోగింప వచ్చును. యేయే భాగములం దేయేయర్థములు వచ్చునట్లుపయోగింప బడినదో తెలిసికొనుట ముఖ్యము. వేదములో వృక్షములును, మండూకములును, నానావస్తు సముదయములు వర్ణింప బడియున్నవి ఇవి దేవతలని పిలుపబడుచున్నవి. కాని దైవములని పిలుపవడుచుండుట లేదు. దేవతయనగా వర్ణింపబడిన విషయమని యర్థము

దేవతయన సాధారణముగా వస్తువని యర్థము (Object) ఇది నూతనాభి ప్రాయము కాదు. కాని మరపునకు వచ్చినదైయున్నది. శౌనకుడు పాణినికి ముందటివాడు. ఏసుక్రీస్తుకు చాలా పూర్వపువాడు. వేలసంవత్సరములకు పూర్వమున్న శౌనకుడు తన అనుక్రమణిక యందు "యాతేనోచ్య తేసాదేవతా" వర్ణింప బడిన దేవతయని పిలువబడుచున్నదని చెప్పియున్నాడు. అట్టి తరుణమందు మనకు ముప్పది మూడుకోట్ల దేవతలేగాక యింక నసంఖ్యాకములైన దేవతలు కలిగియుండ వచ్చును. ఒకప్పుడు శౌపర్ అను ఆంగ్లేయకవి శోషపీఠ పాన్పునుగూర్చి వర్ణించవలసి వచ్చెను. అట్టి తరుణమందది యతని దేవతయని యనగా వర్ణింప బడువస్తువు. ప్రస్తుతము వేదమున దేవత. మీరు నాయంశములను ఖండించ వచ్చును. అట్టి సమయమందేను మీదేవతను. అసలర్థము మరచి పోవుటవల్ల ప్రతిదేవతను పూజించు చున్నాము. కనుకనే హిందూదేశము హాస్యముల పాలైనది. అజ్ఞానమే తప్పిదమునకు మూలకారణము. నిన్నటి దినము లండన్ మిషన్ స్కూలులో మన అధ్యక్షులు చెప్పినట్లు మనము మానవ బృందముయొక్క అజ్ఞానము పోగొట్టుటకై విద్యగరప వలసియున్నది. మన మజ్ఞానముతో పోర వలసి యున్నది. ఈ యజ్ఞానమునే శంకరాచార్యులు అవిద్య యని బేర్కొని యున్నాడు. ప్రపంచమందల్లి పాపముల కెల్లనిదియే మూలకారణము. నిజమైనజ్ఞానము మనకు గలిగినపుడే మనము రక్షింపబడ గల్గుదుము.

38. గతదివసము క్రైస్తవ మిషనరీ సోదరులు మనయొక్క యౌన్నత్యమునకు తామెల్లవిధముల సహాయము చేసెద మనియు మనకై యెట్టి కష్టములనైన భరించెదమనియు చెప్పినపుడు నాకు మహదానందమైంది.

39. ఋగ్వేదము భాషాంతరీక రింపబడియున్నది. అందరి కందు బాటులోనున్నది. మనకెక్కువ వాడుకలో నున్న కృష్ణయజుర్వేదము భాషాంతరీ కరింప బడియుండలేదు. దాని యందు విశేషభాగము వచనమే అయి యుండుటచే యజుర్వేదమని పిలువ బడుచున్నది. మన మాతృభాషలయందు దానిని భాషాంతరీకరించి జన సామాన్యమున కుపయోగపడునట్లు జేయ వలసియున్నది. ఈ వేద ప్రారంభమున "ఇషేత్వా" అనగా ఆహారము కొరకను చిన్న ప్రార్థన యున్నది. క్రైస్తవు లిటులనే మన కేదినమాహార మా దినమొసగుమని దేవుని ప్రార్థించు చున్నారు. ఇచ్చట ఆహారమనగా శరీరమును ఆత్మనుకూడా తృప్తిపరచు చున్నది. అని అర్థము. "దేవో వసవి తప్రార్పయతు శ్రేష్ఠతమాయకర్మణే" సృష్టికర్త అయిన ప్రభువు మనలను ఘన కార్యములను జేయించవచ్చును. క్రైస్తవులు మాచే దుష్కార్యముల చేయించవద్దని ప్రార్థించినట్లే "విశ్వమస్మత్ ప్రవహంతువిప్రం" అనియున్నది. మమ్ము పాప విమోచనులను గావింపుమని యున్నది. "స్వస్త్యత్తరాణ్యసీయ॥ నాకార్యములెల్ల నాశీర్వదింప బడుగాక" ప్రజాంపాహి॥ ప్రజలను రక్షింపుము. నే నుడివిన విషయముల కీ యాధారములు చాలును.

(ఇంకావుంది)

రిజిష్టర్డు నెం. 328/94
బ్రహ్మంగారి మఠం - 516 603. కడప జిల్లా.

భారతదేశములోని పవిత్ర పుణ్య క్షేత్రాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠమూ ఒకటి కడప జిల్లాలో ఉన్న ఈ క్షేత్రాన్ని సందర్శించి, స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కావలెనని భారత దేశములోని నలుమూలల నుండీ భక్తులు ప్రతి రోజూ వేల సంఖ్యలో వస్తున్నారు.

ఈ స్వామి వారిని తిలకించుటకు వచ్చే వైశ్య యాత్రికులకు భోజన, నివాస వసతులు కల్పించుటకు - 8.2 1993వ తేదీన వసతి భవనములో నిత్యాన్నదాన సత్రమును ప్రారంభించారు 5.11.1995 ఆదివారము ఈ సత్రమునకు శాశ్వత భవనమును నిర్మించుటకు శంఖుస్థాపన జరిగింది.

ఈ అన్నదాన సంఘానికి

రూ.10,116/-లు ఇచ్చిన దాతలు శాశ్వత మహారాజ పోషకులు గానూ,

రూ.5,116/-లు ఇచ్చిన దాతలు శాశ్వత రాజ పోషకులు గానూ,

రూ.2,116/-లు ఇచ్చిన దాతలు పోషకులు గానూ ఉంటారు.

రూ.1,116/-లు ఇచ్చిన దాతల పేర ఒక రోజు ఒక పూట భోజనం.

భవన నిర్మాణానికి 50 వేల రూపాయలు ఇచ్చిన దాత పేరున నూతన అన్న సత్రములో ఒక గదిని నిర్మిస్తారు.

రూ.10,516/-లు లేక అంతకు మించి ఇచ్చిన వారు, పై సంఘమునకు శాశ్వత వంశ పారంపర్య సభ్యులుగా ఉందురు దాత తన హయాములో గానీ, తదనంతరము కానీ తనకు మారుగా దాతచే సూచించబడినవారు ఈ సంఘములో శాశ్వత సభ్యులుగా ఉందురు. సంవత్సరములో 6 రోజులు వీరికి ఉచిత సౌకర్యము కలిగించబడును.

రూ.5,116/-లు ఇచ్చిన దాతల పేరున 10 × 19 అడుగుల అటాచ్డ్ బాత్‌రూముతో కూడ రూము నిర్మించబడును. వీరికి సంవత్సరములో 30 రోజులు ఉచిత సౌకర్యము కలిగించబడును

ఈ సత్రం భవన నిర్మాణానికీ, నిత్యాన్నదాన పథకానికి విరాళాలు ఇవ్వదలచిన దాతలు నేరుగా, పై పేర క్రాస్ చేసిన చెక్కును కానీ, క్రాస్ చేసిన డి.డి.ని కానీ ప్రొద్దుటూరులోని ఏ బ్యాంకులో నైనా చెలామణి అగునట్లుగా, పై అడ్రసుకు పంపి, రశీదు పొందగోరుచున్నాము.

5 వేలరూపాయలకు పైబడి ఇచ్చిన దాతల ఛాయా చిత్రాలను పవిత్ర నామాలతో అన్న సత్ర భవనము నందు ఉంచుతారు.

భవన నిర్మాణ కార్యక్రమం శీఘ్రగతిన సాగుచూ ఉంది. ఈ పవిత్ర కార్యక్రమానికి సహకరించ దలచుకొన్న పవిత్ర హృదయులగు వైశ్య మహనీయులను వెంటనే సహకరించగోరుచున్నాము.

జూటూరు శరభయ్య
కార్యదర్శి

'ప్రజాబంధు','దానశీల' కామిశెట్టి సుబ్బరావు
అధ్యక్షులు

ఈ నెలలో మీ కర్తవ్యము

(21.3.1997 నుండి 20.4.1997 వరకు)

చెక్కు ద్వారా అమ్మకం పన్నును చెల్లించు వర్తకులు తాము కట్టవలసిన అమ్మకం పన్ను మొత్తానికి చెక్కును వ్రాసి ఏప్రిల్ నెల 15వ తేదీలోగా అందుకు సంబంధించిన అమ్మకం పన్ను శాఖాధికారులకు అందునట్లుగా ప్రతి నెలా పంపవలసిన A-2 రిటర్నును పంపాలి. చెక్కు ద్వారా కాకుండా చలానా ద్వారా అమ్మకం పన్నును చెల్లించు అసెసీలు తాము పంపవలసిన A-2 రిటర్నును ఏప్రిల్ నెల 20వ తేదీన గానీ, అంతకు ముందుగా గానీ చేరునట్లుగా పంపాలి.

పదవీ విరమణ చేయు ఉద్యోగులకు 1997 ఫిబ్రవరి నెలలో చెల్లించిన జీతము - ఆ జీతములో తగ్గించి పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు స్టేట్‌మెంటును అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ మార్చి నెల 31వ తేదీలోగా చేర్చాలి.

1997 ఫిబ్రవరి నెల జీతములపై పట్టుకొన్న ఆదాయపు పన్ను వివరాలను తెలుపు 23వ నెంబరు ఫారాన్ని అందుకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ మార్చి నెల 31వ తేదీ లోగా చేర్చాలి.

మీరు ఆదాయపు పన్ను చట్టములోని 115 K సెక్షన్ మేరకు లభించు లబ్ధిని పొందదలచుకొన్న చిల్లర వర్తకులా? అయితే, మీ వ్యాపారానికి సంబంధించిన స్టేట్‌మెంట్ ఫారము నెం. 4A లేక 4B ని తగిన ఆధారాలతో మీకు సంబంధించిన ఆదాయపు పన్ను అధికారికి ఈ మార్చి నెల 31వ తేదీ లోగా చేర్చాలి.

మీరు ఈ క్రింది మూడు తరగతులలో ఏ తరగతికైనా చెంది ఇంత వరకూ ఆదాయపు పన్ను చట్టము క్రింద పొందవలసిన శాశ్వత ఖాతా నెంబరును పొందనివారా? అయితే శాశ్వత ఖాతా నెంబరును పొందుటకు ఈ మార్చి నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేయాలి.

1. గడచిన 1996-97 ఆర్థిక సంవత్సరములో 'నిల్' రేటుతో విధించదగు ఆదాయపు పన్ను మొత్తమునకు మించని ఆదాయము కలవారు.

2. 1996-97 ఆర్థిక సంవత్సరములో జరిగిన అమ్మకాల మొత్తమూ, టర్నోవరూ, గ్రాస్‌రిసిప్ట్స్ రూ.50,000/-లకు మించవచ్చునను పన్ను చెల్లింపుదారుడు.

3. ఇంత వరకూ శాశ్వత ఖాతా నెంబరును కేటాయించబడని వారు.

... Post WITHOUT PREPAYMENT ...

Printed, Edited & Published by P. Lakshmi Kantham Sreshty
M/s. Vasavee Printers, CUDDAPAH - 516 002. ☎ : 25025.